ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★ ★

Regd.A-309.

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు. 27-00	28-00	86-00
అర సంవత్సరానికి	రు. 14-00	15-00	19-00
మూడు నెలలకు	రు. 7-00	8-00	10-00

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 4½ అం॥ వరకు కాలం అం॥ కి	4-00
కంటార్కు 100 అం॥ 12 నెలలకు	3-00
కంపెనీల టెండర్ నోటీసులు	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	4-00

సంపుటి 4 : సంచిక 198 * సికింద్రాబాద్ 21-4-1964 ముగ్గురువారం * 4 పేజీలు : 7 నయా పైసలు

ఫౌమా విడుదల: కొత్త మంత్రివర్గ స్థాపనకు ఆహ్వానం

తిరుగుబాటు తారుమారైన సూచన

బాంకాక్, ఏప్రిల్ 20

లావోస్ తటస్థవర్గ నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫౌమా రాజు సౌవాంగ్ వర్థనకు నూతన మంత్రివర్గం జాబితాను సమర్పించడానికి గాను. నేడు రాజు నివాసస్థానమైన రాజధాని లువాంగ్ ప్రబాంగ్‌కు వెళ్ళినట్టు వియంటియెన్ రేడియో ప్రకటించినది.

వియెంటియెన్‌లో నిన్న మితవాద వర్గ సైనికులు అధికారాన్ని చేజిక్కించుకొన్న కారణంగా ప్రిన్స్ సౌవన్న ఫౌమాను కొత్తమంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందిగా రాజు కోరారు.

ప్రిన్స్ ఫౌమా వెంట మితవాద నాయకుడు, ఉపప్రధాని, ఆర్థికమంత్రి అయిన జనరల్ ఫౌమీ నోసావన్ కూడా ఉన్నారు.

మాతన ప్రభుత్వంలో మితవాదులు తటస్థవర్గంవారు మాత్రమే ఉంటారని, కాకుండా కమ్యూనిస్టులు ఉండరని, అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

నిన్నటిరోజు సాయుధ తిరుగుబాటు తరువాత అధికారాన్ని చేజిక్కించుకొన్న మితవాదవర్గం తటస్థవాద ప్రధాని అయిన సౌవన్న ఫౌమాను నిర్బంధం నుండి విడుదలచేసినట్టు సైగాన్‌లోని దౌత్య అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

[illegible] విడుదలవార్త [illegible] సింగపూర్ [illegible] రేడియో ద్వారా [illegible] తిరిగి అధికారంలోకి వచ్చినదీ లేనిదీ మాత్రం స్పష్టంగా తెలియడంలేదు.

వియన్‌టైన్ పరిస్థితి ఇంకా అయోమయంగా ఉన్నట్టు సింగపూర్ వర్గాలవారు తెలుపుతున్నారు.

తిరుగుబాటు తారుమారైనట్టు వాషింగ్టన్‌లో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వివరించారు. "ఈసారి మేము వ్యాఖ్యానించేదేమీలేదు" అని ఆయన అన్నారు.

ఫౌమా విడుదలైనారని, పరిస్థితి యథాపూర్వస్థాయికి వెళ్ళినదనీ సైగాన్‌లోని తమ రాయబార కార్యాలయం ద్వారా తెలిసినట్టు కూడా అమెరికా విదేశాంగశాఖ తెలుపుతున్నది.

సైనిక తిరుగుబాటు నాయకులు మితవాదవర్గ అగ్రనాయకుడైన జనరల్ ఫౌమీనాసవాన్‌కు తిరుగుబాటు జరిపినందులకై క్షమాపణ చెప్పుకొన్నట్టు తెలుస్తున్నది.

వియన్‌టైన్ రేడియో ఇంకా తిరుగుబాటువర్గం ప్రకటనలను ప్రసారంచేస్తూన్నది.

నిన్నటి తిరుగుబాటు అనంతరం ఫౌమా అధికారాన్ని అప్పగింత పెట్టే విషయం మాత్రం ఈ రేడియో పేర్కొనలేదు.

తన పతి నిర్బంధం నుండి విడుదలైనట్టు, వియన్‌టైన్ నుండి సమాచారం అందినట్టు సౌవన్న ఫౌమా పతి పారిస్‌లో ప్రకటించారు.

వాషింగ్టన్: లావోసు రాజు సవాంగు వర్థన్నతో యువాంగు ప్రబాంగులో సంప్రతింపులు జరిపిన అనంతరం, లావోస్ తటస్థ వర్గ నాయకుడు సౌవన్న ఫౌమా నే వియన్‌టైన్‌కు తిరిగి వచ్చార అభి సర్గాలకు చెందిన ఒక అమెరికన్ జాతీయుడు తెలియచేశాడు.

నిన్న తిరుగుబాటు జరపడానికి ప్రయత్నించిన మితవాదవర్గ నాయకుడు జనరల్ అభే, జనరల్ నోసవాన్ ఫౌమా తిరుగు ప్రయాణంలో ఆయన వెంటఉన్నారని కూడాఆయనచెప్పారు.

సీటో రాజ్యాలకు ఉత్తర వియత్నామ్ దౌత్య ప్రతినిధి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 (పిటిఐ)

దక్షిణ వియత్నామ్ వ్యవహారాలలో సీటో రాజ్యాలు జోక్యం చేసుకొనే పక్షంలో, అవి పూర్తిగా విఫలకాగలవని ఇండియాలో ఉత్తర వియత్నామ్ తాత్కాలిక దౌత్య ప్రతినిధి శ్రీ బీజాన్ నేడు ఇక్కడ చెప్పారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ జాన్ పై విధంగా అన్నారు.

ముఖ్యచర్చలకై ఢిల్లీ రావలసినదిగా వినోబాకు నెహ్రూ లేఖ

వర్ధాగంజ్ ఏప్రిల్ 20

వర్ధాజిల్లాలోని లెక్టర్ శ్రీ ఎ. ఎస్. ఖేరి నేడు పౌనార్ ఆశ్రమంలో ఆచార్య వినోబాభావేను కలుసుకొని ఆయనకు ప్రధాని నెహ్రూ వ్రాసిన ఒకఉత్తరాన్ని అందజేశారు.

ముఖ్యవిషయాలపై చర్చలు జరపడానికి ఢిల్లీ రావలసినదిగా ప్రధాని ఆచార్య వినోబాను ఆహ్వానించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కొన్ని సమస్యలపైతమ అభిప్రాయాలను తెలుపుమని వినోబాసమాధానం వ్రాసినట్టు తెలుస్తున్నది.

సైప్రస్ గొర్రెల కాపరుల హత్యపై సమితి సైనికుల దర్యాప్తు

నికోసియా, ఏప్రిల్ 20 (రాయిటర్)

సైప్రస్ ప్రభుత్వం ప్రకటించినట్టు హామిట్ మండ్రెస్, నో గ్రామాలలో టర్కీ సైప్రస్ గొర్రెకాపరులిద్దరు మరణించినట్టు రుజువుకాలేదని దర్యాప్తు జరిపిన కెనడా సైనికులు పేర్కొన్నారు.

దేశంలో యుద్ధనౌకల నిర్మాణానికి బ్రిటిష్ సంస్థతో సంప్రదింపులు

నౌకాదళ సప్తాహ ఉత్సవాలలో రక్షణ మంత్రి చవాన్ ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 20

భారతనౌకాదళానికి యుద్ధ నౌకలను నిర్మించే ప్రతిపాదనను గూర్చి బ్రిటిష్ నౌకా నిర్మాణసంస్థకు, భారత ప్రభుత్వానికి మధ్య సంప్రతింపులు కొనసాగుతున్నాయని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ చెప్పారు.

ఈ సంప్రతింపులు విజయవంతమైనట్టయితే, బ్రిటిష్‌సంస్థ సహాయంతో, మజగాన్ డాక్ వద్ద యీ యుద్ధ నౌకలని నిర్మాణం జరుగుతుందని ఐ. ఎన్. ఎస్ మైసూరు (నౌక)పై పత్రికా ప్రతినిధులకు ప్రశ్నలకు సమాధానంగా శ్రీ చవాన్ చెప్పారు.

భారతదేశానికి అమెరికా సహాయం కొనసాగింపుపై అమెరికా అధికార్లతో చర్చలు జరపడానికి, మే నెల 17 వ తేదీన బయలుదేరి, తాను అమెరికా వెడుతున్నట్టు శ్రీ చవాన్ చెప్పారు. అమెరికాలో ఆయన 10, 11 రోజుల పాటు ఉంటారు. భారతదేశానికి తిరిగి వస్తూ, దారిలో ఆయన బ్రిటన్‌లో కూడా దిగుతారు.

నౌకాదళ సిబ్బందికి శిక్షణ యిచ్చే నిమిత్తం ఒక జలాంతర్గామిని సేకరించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన చెప్పారు.

నౌకాదళ సప్తాహం ప్రారంభం

భారత నౌకాదళానికిచెందిన నౌకలన్నీ జారులు తీర్చగా, ఇండియా గేట్ వే వద్ద భారత నౌకాదళ పతాకాన్ని నేటి ఉదయం ఎగురవేయటంతో నౌకాదళ సప్తాహం ప్రారంభమైంది. నౌకలన్నిటినీ యీ సందర్భానికి తగినట్టుగా అలంకరించారు.

కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్, గేట్ వే వద్ద గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆ తరువాత ఐ. ఎన్. ఎస్. అజేతో బయలుదేరి, నౌకాదళానికి చెందిన ఇతర నౌకలను శ్రీ చవాన్ తనిఖీచేశారు. నౌకాదళసిబ్బంది ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ బి. ఎస్. సోమన్ శ్రీ చవాన్‌కు ఇండియా గేట్ వేవద్ద స్వాగతం చెప్పారు.

అడ్మిరల్ సోమన్, రియర్ అడ్మిరల్ ఎస్. జి. కర్మార్కర్ వెంటరాగా, రక్షణ మంత్రి వివిధ నౌకలను సందర్శించడానికి వెళ్ళినప్పుడు, ఆయా నౌకల అధికారులు, సిబ్బంది శ్రీ చవాన్ చూచి జేజే ధ్వానాలుచేశారు.

ఐ. ఎన్. ఎస్. మైసూర్‌పై రక్షణ మంత్రి చవాన్‌కు రియర్ అడ్మిరల్ సోమన్ స్వాగతం చెప్పారు. నౌకా సిబ్బంది గౌరవ వందన సమర్పించింది. పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా, మే నెల 17వ తేదీన తాను అమెరికాకు బయలుదేరనున్నట్టు శ్రీ చవాన్ చెప్పారు. విమాన వాహక నౌక ఐ. ఎన్. ఎస్. విక్రాంతితో సహా నౌకాదళానికి చెందిన 25 నౌకలు యీ ఉత్సవంలో పాల్గొంటున్నాయి.

లావోస్ పరిణామాలపట్ల ఇండియా ఆందోళన

ఫౌమాను వెంటనే విడుదల చేయించడానికి ప్రయత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమా అరెస్టు పట్ల భారత ప్రభుత్వం ఆందోళనను వ్యక్తపరచినట్టు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ఫౌమానువెంటనే విడుదలచేయాలని అధికారులను కోరవలసినదిగా లావోస్‌లోని అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం అధ్యక్షుడిని ప్రధాని నెహ్రూ ఇదివరకేకోరారు. ఈ సంఘం అధ్యక్షుడు భారతీయుడనే విషయం పాఠకులకు బహుశా తెలిసే ఉంటుంది.

లావోస్‌లో పరిణామాలపై వ్యాఖ్యానిస్తున్న ఆ ప్రతినిధి అక్కడవార్తలువిని ప్రభుత్వానికి ఆందోళన కలిగినదని, దానికి కారణం లావోస్ ప్రజలు మిత్రులు కావడం మాత్రమే కాదని జెనీవా ఒప్పందం ప్రకారం లావోస్‌లోని పర్యవేక్షక సంఘం అధ్యక్షపదవిని బాధ్యతలను స్వీకరించడం కూడా కారణమని ఆయన అన్నారు.

లావోస్ తాటస్థ్యానికి ఇండియా మద్దతు

ఇండోచైనాలో శాంతి, సుస్థిరతలు కాపాడబడాలనే విషయంలో భారత ప్రభుత్వానికి ఎంతో ఆసక్తి ఉన్నదని, లావోస్ తాటస్థ్యాన్ని ఇండియా ఎల్లప్పుడూ బలపరుస్తూ వచ్చినదని ఆయన అన్నారు. పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతున్నది. ప్రభుత్వం లావోస్‌లోని తమ రాయబార కార్యాలయంలోను అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం అధ్యక్షునితో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూనే ఉన్నది.

ఒక్క లావోస్‌లోనేకాదు ఈప్రాంతం అంతటికూ తటస్థవిధానం అవలంబింపబడాలన్నది ఇండియా ఆకాంక్ష అని ఇటీవల జెనీవా మహాసభ సభ్యులకు ఇండియా వ్రాసినలేఖవల్ల స్పష్టమవుతుంది. కాంబోడియా తాటస్థ్యాన్ని గురించి హామీ ఇవ్వడానికి జెనీవా రాజ్యాల మహాసభ నొకదానిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను అంగీకరించాలని ఆ లేఖ సహాధ్యక్షులను కోరినది.

కారణాలు

ఇటీవల పరిణామాలకు ప్రధాన కారణం మిత్రమ ప్రభుత్వం సక్రమంగా పని చేయడానికి వీలుగా వియంటియెన్ నుకాని, పాతరాజధాని లువాంగ్ ప్రబాంగ్‌నుకాని నిస్సైన్యం చేయాలన్న విషయంపై మూడు వర్గాలమధ్య అంగీకారం కుదరకపోవడమేనని తెలుస్తున్నది.

ఏప్రిల్ 17 వ తేదీనాడు జార్స్ మైదానంలో జరిగిన సమావేశంలో మితవాద వర్గనాయకుడు జనరల్ ఫౌమీ నోసవాన్ ఉభయ రాజధానులలో ఏ ఒక్కదానీ నిస్సైన్యం చేసే విషయంపై హామీ ఇవ్వడానికి నిరాకరించారు.

పాథెట్ లావో, తటస్థ వర్గాలవారు మాత్రం లువాంగ్ ప్రబాంగ్‌ను నిస్సైన్యం చేయాలని గత డిసెంబర్‌లో అంగీకారానికి వచ్చారు.

17వ తేదీ సమావేశం విఫలమవడంవల్లనే సౌవన్న ఫౌమా తమ రాజీనామా సంకల్పాన్ని ప్రకటించారు.

యాత్రికులకు సౌకర్యాల అభివృద్ధికై త్వరలో కార్పొరేషన్ ఏర్పాటు

కలకత్తా, ఏప్రిల్ 20 (పి.టి.ఐ)

దేశంలో యాత్రా సౌకర్యాల, అభివృద్ధికిగాను కేంద్ర ప్రభుత్వం త్వరలో ఒక కార్పొరేషన్‌ను నెలకొల్పనున్నట్టు రవాణా మంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడు ఇక్కడ ప్రకటించారు.

యాత్రికులకు నివాసవసతి, రవాణా తదితర సౌకర్యాలు కల్పించడానికిగాను కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పథకాలను అమలు జరుపుతుంది.

తూర్పు మండలానికి సంబంధించిన టూరిస్ట్ ట్రాఫిక్ సలహామండలి సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంలో మంత్రి పైవిషయం చెప్పారు.

టూరిస్టులు ఇప్పటిమాదిరిగానే వస్తుంటే అదనంగా కనీసం ఐదునేల గదులు అవసరమని ఆయన అన్నారు. ఇందుకుగాను 25 లోట్ల రూపాయలు అవసరమనీ, రాష్ట్రప్రభుత్వాల సహకారంతో మాత్రమే దీనిని సాధించవచ్చునని మంత్రి అన్నారు.

ఆంధ్రరాష్ట్రంపట్ల ఉపరాష్ట్రపతి అభిమానం

న్యూఢిల్లీ ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్‌కు తాను సంతోషకరుడవడినన్నానని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడిక్కడ అన్నారు. తాము ఆంధ్రలో జన్మించామని, తమ జీవితంలో తొలి పదేళ్ళు అక్కడేగడిపామని ఆయనచెప్పారు.

తర్వాత తాము జీవితంలో సాధించగలిగిన దేదైనా ఉంటే అదంతా ఆ తొలిపదేళ్ళ శిక్షణ ఫలితంగా వేనని ఆయన అన్నారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడి పదేళ్ళు పూర్తయిన సందర్భంగా ఇక్కడ ఏర్పాటైన ఉత్సవాల ముగింపు సమావేశంలో మాట్లాడుతూఆయన అలా అన్నారు.

ఈ సందర్భంలో ఉపరాష్ట్రపతి గత పదేళ్ళలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని వివరిస్తున్న ఒక ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. శ్రీ ఈశ్వరదత్ సంపాదకత్వం వహించిన ఈ సంచిక ప్రతిని ఆయన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు అందజేశారు.

భాష, సంస్కృతి మతం విషయంలో ఆంధ్ర రాష్ట్రం ఇతరులకు ఆదర్శ ప్రాయంగా రూపొందినదని, జాకీర్ హుసేన్ అన్నారు. గత పదేళ్ళలో వివిధ రంగాలలో రాష్ట్రం సాధించిన అభివృద్ధి గణనీయమైనదని పేర్కొంటూ మున్ముందు రాష్ట్రం మరింత అభివృద్ధిని సాధించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సంజీవయ్య ప్రసంగం

రాష్ట్రంలో గొప్ప పంటపండుతుందనీ, దీనిని సక్రమంగా వినియోగించుకోగలిగినపక్షాన దేశమంతటిలోను ఆంధ్రప్రదేశ్ అత్యున్నతస్థానం అలంకరించగలదని ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మంత్రిగాను, ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిపదవి నిర్వహించటానికి పూర్వం మొదటి ఆంధ్ర మంత్రివర్గంలో మంత్రి పదవిని నిర్వహించిన శ్రీ సంజీవయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగుశాఖ మాజీమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి కూడా ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రజలు స్వతంత్ర భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణానికై ప్రారంభించిన ఉద్యమ పూర్వాపర సందర్భాలను పునశ్చరణచేశారు. ప్రత్యేక రాష్ట్ర సిద్ధికై అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మ బలిదానాన్ని ఆయన పేర్కొన్నారు.

గత దశాబ్దిలో ఆంధ్రప్రదేశ్ అనేక విస్పష్టమైన అభ్యుదయకర పరిణామాలు పొంది ఘన విజయాలు సాధించిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని హిందూముస్లిం ప్రజలలో సుహృద్భావ సంబంధాలు దృఢతరమైనాయి. కాగా ఆంధ్రప్రదేశ్ మతసామరస్య రంగంలో ప్రత్యేక స్థానం వహిస్తూంది. కేంద్ర ప్రభుత్వ మంత్రులు, డిప్యూటిమంత్రులు మాత్రమేగాక ఆంధ్ర ప్రదేశ్ నుండి పార్లమెంటునకు ఎన్నికైన పలువురు సభ్యులు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

జపాన్ విద్వాంసునికి టాగోర్ పతకం

టోక్యో, ఏప్రిల్ 20 (ఎ.యఫ్.డి)

బౌద్ధమతంపై ప్రపంచ విఖ్యాత విద్వాంసుడు ప్రొఫెసర్ నెట్సుసుజాకీకి భారత సాహిత్య, సంస్కృతి వ్యవహారాల ఆసియాసంఘం టాగోర్ పతకం బహూకరించింది.

కాశ్మీర్‌లో సమితి పరిశీలకుల సంఖ్య పెంచాలని సిఫార్సు

నేడే ఉథాంట్‌కు నివేదిక సమర్పించనున్నట్టు డాక్టర్ రాల్ఫ్‌బంచ్ ప్రకటన

రావల్పిండి, ఏప్రిల్ 20

కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణి వద్ద పర్యవేక్షక బృందం సంఖ్యను పరికరాలను హెచ్చించాలని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి సిఫార్సు చేయగలనని సమితి రాజకీయ వ్యవహారాల ఉపకార్యదర్శి డాక్టర్ రాల్ఫ్‌బంచ్ నేడిక్కడ చెప్పారు.

భారత పాకిస్తాన్ నాయకులతో చర్చల అనంతరం న్యూయార్క్‌కు తిరిగి వెడుతున్న డాక్టర్ బంచ్ తాము ప్రయాణ సమయంలో తమ నివేదికను వ్రాయనున్నట్టు రేపు దానిని ప్రధాన కార్యదర్శికి సమర్పించనున్నట్టు తెలిపారు.

తన నివేదికలో ఇతర విషయాలతో పాటు, సమితి పరిశీలకుల సంఖ్య హెచ్చింపు, రవాణా, వార్తా సౌకర్యాల అభివృద్ధి గురించి పేర్కొనగలనని డాక్టర్ బంచ్ చెప్పారు.

యుద్ధ విరమణరేఖను సమితి ఎంతకాలం అమలులో ఉంచగలదని పాక్ విలేకరి ప్రశ్నించగా, యుద్ధ విరమణ రేఖ అమలులో ఉండడమేకాక, దానిని పటిష్ఠవంతం చేయాలని కూడా ఉభయ పక్షాలవారు అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు డాక్టర్ బంచ్ జవాబు చెప్పారు.

యుద్ధ విరమణరేఖను రద్దుపరచడం ఉభయపక్షాల అంగీకారంపై ఆధారపడి ఉండగలదని ఆయన అన్నారు.

పరిశీలకుల బృందంలో అమెరికన్లను నియమించనందుకు ఇండియా ఆక్షేపణ తెలిపినదా అన్న ప్రశ్నకు, తన చర్చలలో ఈ విషయం ప్రస్తావనకు రాలేదని, రాజకీయంగా చిక్కులు ఏర్పడగలవనే ఉద్దేశంతో పరిశీలకుల బృందంలో పలుగ్రహరాజ్యాలనుండి కూడా సైనిక దళాలను నియమించరాదన్న నియమం పాటించాలని సమితి కొంతకాలం క్రితమే నిర్ణయించినదని డాక్టర్ బంచ్ చెప్పారు.

ఇందిరాగాంధీ న్యూయార్కు చేరిక

న్యూయార్కు, ఏప్రిల్ 20

అమెరికాలో 8 రోజులపాటు పర్యటించడానికి టోక్యోనుండి శాన్‌ఫ్రాన్సిస్కోమీదుగా, శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడకు వచ్చారు

ప్రసంచ ప్రదర్శనం మొదటిరోజు ఉత్సవాలలో పాల్గొనటమే కాక, శ్రీమతి ఇందిరాగాంధీ వాషింగ్టన్ కూడా వెడతారు.

కాశ్మీర్ గ్రామంలో అగ్ని ప్రమాదం: 75 ఇళ్ళు దగ్ధం

జమ్మూ, ఏప్రిల్ 20 (పిటిఐ)

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ రేఖపై ఉన్న మోయల్ గ్రామంలో గత రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలోసుమారు 75 ఇళ్ళు పూర్తిగా దగ్ధమైనట్టు ఇక్కడకు అందిన వార్తలు పేర్కొంటున్నాయి.

దాదాపు 400 మంది నిరాశ్రయులైనారు.

జెస్సోర్ తుఫానులో మృతుల సంఖ్య 184

ఢాకా ఏప్రిల్ 20 (పి.టి.ఐ)

జెస్సోర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ఏప్రిల్ 11న సంభవించిన తుఫాను భీభత్సంవల్ల మొత్తం 184 మంది మరణించారనిఇవ్వాళఅధికారికంగా తెలిసింది

టాక్సీని ఢీకొన్న ట్రక్కు పేవ్‌మెంట్ మీదికెక్కిన ప్రమాదం

నిద్రిస్తున్న ఆరుగురి దుర్మరణం

బొంబాయి ఏప్రిల్ 20

ఉత్తర బొంబాయిలోని దెలిస్లేరోడ్డుపై నేటి తెల్లవారు ఝామున అతివేగంగా వస్తున్న లారీ ఒకటి టాక్సీతో ఢీకొని, పేవ్‌మెంటు పైనిద్రిస్తున్నవారి మీద నుండి పోగా ఆరుగురు వ్యక్తులు మరణించారు.

టాక్సీ డ్రైవర్‌తో సహా మరో 18 మందికి గాయాలుతగిలాయి. గాయాలు తగిన వారిలో ఏడుగురు వ్యక్తులను ఆసుపత్రిలో చేర్పించారు.

యురేనియం ఉత్పత్తి తగ్గించడానికి రష్యా అమెరికాల నిర్ణయం

న్యూయార్క్, ఏప్రిల్ 20

అణ్వస్త్రాలలో ఉపయోగించే ప్రేలుడు పదార్థాల ఉత్పత్తిని మరింత తగ్గించి వేయగలదని ప్రకటిస్తూ అధ్యక్షుడు జాన్సన్ సోవియెట్ ప్రధాని కృశ్చేవ్‌కూడా అదే విధంగా చేయదలచినట్టు సూచించారని నేడు వెల్లడించారు.

మరోవంక రష్యాకొత్తగా నిర్మిస్తున్న రెండు పెద్దఅణు రియాక్టర్లను నిలిపి వేసినదని అణ్వస్త్రాల కోసం యురేనియమ్. 235 ఉత్పత్తినితగ్గించివేసినదని సోవియెట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించినది.

వాలుగేళ్ళగడువులో యురేనియమ్ ఉత్పత్తిని గణనీయమైన మేరకుతగ్గిస్తున్నట్టు ప్రకటించిన జాన్సన్ ఇతర వాటితోకలిపి ఈ తగ్గింపువల్ల ప్లుటోనియమ్ ఉత్పత్తి 20 శాతం, యురేనియమ్ ఉత్పత్తి 40 శాతం తగ్గుతుందని చెప్పారు.

అసోసియేటెడ్ ప్రెస్ ఏర్పాటు చేసినవిందులో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

అణుశక్తితో నడిచే నౌకలతో అమెరికాలో ప్రత్యేకదళం ఏర్పాటు

వాషింగ్‌టన్, ఏప్రిల్ 20

అణుశక్తితోనడిచే అమెరికన్ నౌకలన్నిటినీ తొలిసారిగా ఒకే ఒక దళం క్రిందకు తీసుకురావడం జరిగింది. ఈ దళం మధ్యధరా సముద్ర ప్రాంతంలో విన్యాసాలు ప్రారంభిస్తాయని తెలుస్తున్నది.

ఈ అణుశక్తి చోదితదళంలో ఒక క్షిపణి వాహకనౌక (లాంగ్ బీచ్) ఒక ఫిరంగినౌక (బెయిన్‌బ్రిడ్జి), విమాన వాహకనౌక ఉన్నాయి.

విమానవాహక నౌకఇదివరకే ఆరవ దళంలో భాగంగా మధ్యధరా సముద్ర ప్రాంతంలో ఉన్నదని అధికారులు చెప్పారు.

యూనివర్సిటీలో మే 11 నుండి భూగర్భ శాస్త్ర చర్చాగోష్ఠి

హైదరాబాద్ ఏప్రిల్ 20 (పి.టి.ఐ)

విశ్వవిద్యాలయ గ్రాంట్సుకమిషన్ యాజమాన్యం క్రింద ద్వివత్సర భూగర్భ శాస్త్రంపై 15 రోజుల చర్చాగోష్ఠి మే 11వ తేదీ నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరుగుతుంది.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భూగర్భశాస్త్రాధికారి డాక్టరు ఎస్ బాలకృష్ణను ఈ చర్చాగోష్ఠికై రెక్టరుగా నియమించారు.

దేశంలోని పలు ప్రాంతాల నుండి 50 మందికిపైగా వచ్చేభూగర్భపరిశోధకులు శాస్త్రజ్ఞులు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని భూగర్భ శాస్త్ర శాఖలో జరిగే ఈ చర్చాగోష్ఠిలో పాల్గొంటారు.

బ్యాంకులను జాతీయం చేయనవసరంలేదని సుబ్రహ్మణ్యం వివరణ

మెంగుళూరు, ఏప్రిల్ 20

బ్యాంకులు తమ జాతీయ విధులను సమర్థవంతంగా నిర్వహించినంత కాలం బ్యాంకులను జాతీయం చేయనవసరం లేదని, ఉక్కుగనులు, భారీ ఇంజనీరింగు శాఖల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

పాతపడిన, బూజుపట్టిన భావాలనే పట్టుకునిప్రేలాడి, బ్యాంకులను జాతీయం చేసినట్టయితే, దేశపురోభివృద్ధికి తోడ్పడటానికి బదులుగా యీ సంస్థలు స్తబ్ధత, నిస్పృహలకు నిలయాలు కాగలవని ఆయనఅన్నారు.

ఇక్కడకు సుమారు 40 మైళ్ళలో కల మణిపాల్‌లో ఒక స్థానిక బ్యాంకు ప్రధాన కార్యాలయభవనాలకు మంత్రి నిన్న ప్రారంభోత్సవంచేశారు. సుమారు 12 లక్షల రూపాయలవ్యయంతో యీ భవనాలను నిర్మించారు.

చిట్టచివరకు బ్యాంకింగ్ పరిశ్రమ ప్రభుత్వ రంగంలో ఉన్నా, ప్రైవేటు రంగంలో ఉన్నా అది పనిచేసే విధానం దానిని నిర్వహించే వ్యక్తిపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

ప్రధానితో అబ్దుల్లా చర్చల సమయంలో బేగ్ తోడుగా ఉంటారట

శ్రీనగర్, ఏప్రిల్ 20

ప్రధాని నెహ్రూతో చర్చలు జరపడానికి ఏప్రిల్ 29వ తేదీనాడు షేక్ అబ్దుల్లా న్యూఢిల్లీ వచ్చినప్పుడు మిర్జా అఫ్జల్ బేగ్ ఆయన వెంటఉంటారు.

ఢిల్లీ చర్చలు ఏధోరణిలో సాగగలదనే విషయంలో తమకు ఎటువంటి అభిప్రాయం లేదని అయితే గత పదకొండేళ్ళలో పరిస్థితులలో ఏ మేమి మార్పులు వచ్చినది తాము అర్థం చేసుకోడానికి యత్నించగలమని శ్రీ బేగ్ నేడు విలేకరులతో అన్నారు

మిర్జా అఫ్జల్ బేగ్ నిన్నరాత్రి శ్రీనగర్ వచ్చారు ఆయన ముజాహిద్ మంజిల్‌లోనే ఉంటున్నారు. తన ఆరోగ్యం ఇంకా బాగుపడలేదని చికిత్స పొందుతూనే ఉన్నానని బేగ్ తెలిపారు.

పంచాంగం

మంగళవారం
21 4-1964

శ్రీ క్రోధి సంవత్సర నిజచైత్ర శుద్ధ దశమి సాయంత్రం 7-30 వరకు. మఘ తెల్లవారుజామున 5-8 వరకు. వర్జ్యం పగలు 4-53 మొదలు 6-30 వరకు.

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు తగ్గుదల, ప్రత్తినూలు తేజి. నూనెలు నిలకడ. మిర్చి. అడవిసరుకులు చురుకుగా ఉండును.

రైతులకు:- అన్ని వ్యవసాయపు పనులకు మంచిది. పనిముట్లు తయారు చేసుకొనవచ్చును.

మంచిచెడ్డలు:- వ్రయాణాలకు అధికారులను దర్శించుటకు, వ్యాపార అభివృద్ధికి, ఉద్యోగప్రాప్తికి, స్థిరాస్తి లాభాదేవీలకు, వివాహ పరిష్కారాలకు, శుభకార్య నిర్ణయాలకు, విద్యా వ్యాసంగాలకు, డబ్బుఇచ్చిపుచ్చుకోడాలకు, స్పెక్యులేషన్‌కు మంచిది.

అదృష్ట సంఖ్యలు:- 3-9-4

ఆంధ్రభూమి

మంగళవారం 21 ఏప్రిల్ 1964

గోదావరి రోడ్డు వంతెన: తెరవెనుక ప్రలోభాలు

రాజమండ్రి వద్ద గోదావరిపై రైలు-రోడ్డువంతెన నిర్మాణానికి సగం ఆర్థిక సహాయంకూడా కేంద్ర ఆర్థిక మంత్రి నిరాకరించడంలో అంతరార్థమేమిటి? రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థిస్తున్నది ఒక కోటి రూపాయలు. జాతీయ రహదారుల అభివృద్ధి కోసం భారీగా ధనం ఖర్చు చేస్తున్న కేంద్రం, ఒక కోటి రూపాయిలు ఆంధ్ర ప్రాంతంలో వినియోగించడానికి ఎందుకు వెనుకాడుతున్నది?

అందుకు బలీయమైన కారణం ఉంది.

ధనలోపం ఎంతమాత్రమూ కారణం కాదు. విజయవాడ నుండి మద్రాసు రైలు మార్గాన్ని పూర్తిగా డబుల్ లైన్ చేయడానికి ధనలోపం అడ్డు రావడం లేదు. దక్షిణాదిన విద్యుచ్ఛక్తి రైళ్లను ఎక్కువ చేయడానికి జాతీయ రహదార్లను అభివృద్ధి చేయడానికి ధనాభావంఅడ్డు రావడం లేదు. గోదావరి రైలు రోడ్డు వంతెన అనేసరికి టి.టి.కె. గారికి ఎక్కడలేని అభ్యంతరాలూ కనబడుతున్నాయి!

అది సహజం. రాష్ట్రాభిమానం అనేది పూర్తిగా త్యజించడం ఒక్క ఆంధ్రులకే సాధ్యంగాని తక్కినవారెవరికీ సాధ్యంకాదు. టి.టి.కె.వంటి సంస్కారులకు, అతిమేధావులకు అది బొత్తిగా సాధ్యం కాదు. ఎంతప్రయత్నించినా టి.టి.కె.గారు ప్రాంతీయాభిమానాన్ని వదులుకోలేరు. రాజాజీ అంతటి మహనీయుడికే అది సాధ్యం కాలేదు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని చివరి వరకూ ప్రతిఘటించి, విభజన అనివార్యం అయాక కుర్చీలు బెంచీల పంపకం దగ్గిర నుండీ మడత పేచీలు వేసి ఆంధ్రులకు అన్యాయం చేశారు ఐతే మేధావంతులు కాబట్టిస్వార్థప్రయోజనాలను ధర్మసూత్రాలుగా భ్రమింప చేయగలరు. అప్పుడు రాజాజీ హిందూ ధర్మ శాస్త్రంలోని "దాయభాగ" సూత్రాన్ని పైకి తీసి దాని ప్రకారం ఆస్తుడికి ఆస్తిలో ఎక్కువ భాగంవస్తుందని వాదించారు! ఇప్పుడు టి.టి.కె. సైతం అలాంటి సూత్రాన్ని దేన్నైనా బూజుదులిపి పైకి తీసి గోదావరిపై రోడ్డువంతెన నిర్మాణం అశాస్త్రీయమని నిరూపించవచ్చును!

టి.టి.కె. లక్ష్యం ఏమిటి? మద్రాసు పోర్టు (రేవు) ప్రాముఖ్యం ఏమాత్రం తగ్గకుండా ఉండడం: అందుకోసం విశాఖపట్నం పోర్టుఅభివృద్ధిని వీలైనంత అరికట్టడం. నేటి రోజుల్లో సరుకు రవాణాలో లారీ సర్వీసులు రైల్వేగుడ్సు సర్వీసుతో పోటీ చేస్తున్నాయి. రాజమండ్రి వద్ద గోదావరిపై రోడ్డు వంతెన ఏర్పడితే, ఒంగోలు యివతల నుండి ఎగుమతి దిగుమతి వాణిజ్యమంతా విశాఖ రేవుకు ముస్లుందు తరలిపోయే ప్రమాదం రావచ్చును. విశాఖ రేవుతో ఎక్కువ సంబంధాలు ఏర్పడితే, మద్రాసురేవు భవిష్యత్తు ఏంగానూ? ఇప్పటికే దక్షిణాన నాగపట్టణం, కొచ్చిన్ రేవుల అభివృద్ధి మూలాన మద్రాసు పోర్టు ట్రాఫిక్ కొంచెం తగ్గింది. నిజానికి యీనాడు మద్రాసు రేవు సరుకురవాణాలో సగభాగం మన కోస్తా జిల్లాల ఎగుమతి దిగుమతులకు సంబంధించినదే

అ వాణిజ్యమంతా విశాఖ రేవుకు తరలిపోతే మద్రాసు పోర్టు ప్రాముఖ్యం దెబ్బ తింటుంది. అంచేత మద్రాసు రవాణాకు సౌకర్యాలు ఎక్కువచేసి, విశాఖరేవు అభివృద్ధిని అదుపులో పెట్టాలి. అందుకేవిశాఖకు "డైరెక్ట్" నిర్మాణానికి అనుమతి దొరకలేదు ఆ పథకం పురిటిలోనే సంధికొట్టి పోయింది. గోదావరిపై రోడ్డువంతెన లేకండా పోతే విశాఖ హార్బరుకు ట్రాఫిక్‌ను అరికట్టవచ్చును. దానికి తోడు విజయవాడ నుండి మద్రాసుకు రైల్వే డబుల్ లైన్ సౌకర్యం కూడా కల్పిస్తే కోస్తాజిల్లాల ఎగుమతి-దిగుమతి వాణిజ్య మంతా మద్రాసుకు పోయి తీరాలి! రోడ్డు రవాణా, రైలు రవాణా అరశాతా మద్రాసు వైపే ప్రవహిస్తుంది. గుంటూరు పొగాకు. నెల్లూరు మైకా వ్యాపారం అంతా మద్రాసు హార్బరుకే చేరి తీరాలి.

రాజమండ్రి వద్ద రోడ్డు వంతెన నిర్మిస్తే, రోడ్డురవాణా విపరీతంగా అభివృద్ధి చెంది విశాఖరేవుకు ప్రాముఖ్యం హెచ్చడమేకాక ఉత్తర దేశంతో మనకు వాణిజ్య సంబంధాలు ఎక్కువ కావచ్చు. రాజమండ్రి వంతెన వాస్తవానికి జాతీయ రహదారి; కాని అది జాతీయ రహదారి కాకండా చేయాలని కొందరు మేధావంతుల ప్రయత్నం. అదేసూత్రంపైన విశాఖరేవు అభివృద్ధి కాకండా ఎక్కడి కక్కడ జాగ్రత్త పడుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని 'మాంగనీస్' ఎగుమతులకు, పైలడిల్లా ముడియినుము ఎగుమతులకు, చేరువైన హార్బరు, అన్ని విధాలా అనువైన హార్బరు, విశాఖపట్నం ఒక్కటే. కాని, ఆ ఎగుమతులు కూడా పూర్తిగా విశాఖ నుండి జరగడం లేదు. కొంత శాతం మధ్యప్రదేశ్ నుండి మద్రాసుకు పోతున్నది! అదీ విశేషం!

రోడ్డురవాణా విపరీతంగా పెరిగిపోతున్నప్పుడు గోదావరిపై రోడ్డువంతెనఏర్పడితే, అదొక జాతీయ రహదారిగా తయారై కూర్చుంటుంది. అపుడు ఆంధ్ర రాష్ట్రానికి ఉత్తర దేశానికీ వాణిజ్య సంబంధాలు ఏర్పడి, మద్రాసు వైపున ఆధారపడే స్థితి తొలగిపోవచ్చు. అలా జరగడం ఆంధ్రరాష్ట్రానికి మంచిది గాని మద్రాసుకు నష్టకరం కదా! అంచేత అంతసులభంగా రోడ్డు వంతెనకు టి.టి.కె. ఎందుకు సహాయం చేస్తారు?

మన ఆంధ్ర మంత్రులకు గాని, నాయకులకు గాని యిలాంటి విషయాలేమీ పట్టవు. దూరదృష్టితో ఆలోచించరు. వారిది విశ్వజనీన దృష్టి. తప్పితే, బొత్తిగా కులతత్వ దృష్టి. ఢిల్లీలో ఉన్నా కులవిభేదాలను విస్మరించి, మొత్తం రాష్ట్ర శ్రేయస్సుగురించి ఆలోచించలేరు. అటువంటప్పుడు మన న్యాయమైన అవసరాలకోసం కృషి చేసేదెవ్వరు? పార్లమెంటులో ఆంధ్ర సభ్యులు గోదావరి వంతెన గురించి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి సమర్పించారు. అంతకన్న ఎక్కువ ఆందోళన జరగాలి. రాష్ట్ర మంత్రివర్గం గట్టిపట్టుపట్టాలి. నిజానికి రాజమండ్రి రోడ్డు వంతెన జాతీయ రహదారి అంచేత కేంద్రమే పూర్తి ఖర్చులు భరించి నిర్మించాలి. విజయవాడ-మద్రాసుడబుల్ లైన్‌కు డబ్బు ఎక్కడి నుండి వచ్చింది? రాజమండ్రి వంతెన, విశాఖ హార్బరు అభివృద్ధి — వాటికి సహాయం ఎందుకు రాదు? రాష్ట్ర నాయకత్వం గ్రహించి హాటిని సాధించే వరకూ తీవ్రకృషి చేయాలి?

సోవియెట్ యూనియన్‌లో భారత మైత్రీ మాసోత్సవం

మాస్కో, ఏప్రిల్ 19 (పి.టి.ఐ)

సోవియెట్ రష్యా భారతదేశాల "మైత్రీ మాసోత్సవాన్ని" పురస్కరించుకొని ఇక్కడ జరిగిన వివిధ సమావేశాలలో దృఢతరమౌతున్న సుహృద్భావ సంబంధాలు, పరస్పర సహకారేచ్ఛ ప్రకర్షస్థానం వహించినాయి. ఏప్రిల్ 1వ తేదీనాడు ప్రారంభమైనమైత్రీ మాసోత్సవాలు ఈ మాసాంతం వరకు జరుగుతాయి.

మాస్కోకు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న టాల్‌స్టాయి నివాస స్థానమైనపోలియానాలో క్రిందటిభారం మైత్రీ ఉత్సవాలు జరిగినాయి. వలువురు ప్రముఖులు ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ రెండు దేశాల ప్రాచీనమైత్రీ సంబంధాలను వివరించి నూతనమైత్రీ పురోగతిని వర్ణించారు. ఈ ఉత్సవానికి భారతరాయబారి శ్రీ టి.ఎన్. కౌల్ ఆహ్వానించారు.

మాస్కోలో జరిగిన ప్రధాన ఉత్సవంలో వలువురు సోవియెట్ శాస్త్రజ్ఞులు భారతీయ రచయిత శ్రీ ఎప్పాల్ ప్రసంగించారు.

తెనాలిలో జిల్లా పబ్లిక్ లైబ్రరీల సెమినార్

తెనాలి, ఏప్రిల్ 20 (పి.టి.ఐ)

ఇక్కడ ఏర్పాటైన గుంటూరుజిల్లా పబ్లిక్ లైబ్రరీల సెమినార్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకాసుబ్రహ్మానందరెడ్డిగత శనివారంరాత్రిప్రారంభోత్సవంచేసారు మున్సిపల్ వ్యవహారాలశాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పుస్తక ప్రదర్శనాన్ని ప్రారంభించారు. సెమినార్ సందర్భంలో ప్రచురించిన ప్రత్యేకసంచికను 'ఆంధ్రజ్యోతి'సంపాదకులు శ్రీ వార్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. సర్వశ్రీ శరణు రామస్వామిచౌదరి, అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయోద్యమ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

అంతకుముందు ముఖ్యమంత్రిని ఆంధ్ర క్రైస్తవ అల్పసంఖ్యాకుల సంస్థ, లజపతిరాయ్ మెమోరియల్ క్లబ్ సన్మానించాయి.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆలపాటి వెంకట్రామయ్య, గొట్టిపాటిబ్రహ్మయ్య ఇక్కడ జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కూడా పాల్గొంటారు.

తణుకులో మద్యనిషేధ వారోత్సవాలు

తణుకు, ఏప్రిల్ 20

తణుకు మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఇటీవల మద్యనిషేధ వారోత్సవాలు జరిగాయి. శ్రీ యర్రమిల్లి నరసింహారావు అధ్యక్షతన సభ జరిగింది. దొంగసారా వ్యాపారాన్ని నిరోధించడానికి స్థానిక అధికారులు తగుచర్యలు తీసుకోవాలని సభ విజ్ఞప్తి చేసింది. సభలో శ్రీయుతులు వంకెద్దు సుబ్బారావు, సూరవరపు వెంకటరత్నం, మహిళాశాంతివాన్, బి. నితుంబన్న ప్రభృతులు ప్రసంగించారు.

రాజకీయ పర్యావలోకనం

అమెరికాలో జాతివివక్షణ: నీగ్రోల దుస్థితి

రెండవ ప్రపంచయుద్ధంలో నీగ్రోలను చూసిన విధానాన్ని పరిశీలిస్తే నాకు అమెరికాతో నీగ్రోలకున్న సంబంధంలో మార్పు వచ్చిందనిపించింది క్లుప్తంగా చెప్పాలంటే ఇదివరకున్న ఆశ అంతరించింది తెల్లవారైన అమెరికనులు యెడల వున్న గౌరవం సడలింది

అమెరికన్ నీగ్రో సైనికుడు తన దేశపు మిలిటరీ దుస్తులనే ధరిస్తాడు తన దేశాన్ని రక్షించడంకోసం మరణానికి సిద్ధపడతాడు అయినా అతని తోటి సైనికులచేత, అధికార్లచేత "నిగ్గర్" అని పిలువబడతాడు. ఎల్లప్పుడూ అతనికి అత్యంతకష్టమైన, అసహ్యకరమైన నీచమైన పనినే యిస్తూ వుంటారు తెల్ల సైనికులు తనని మనిషికంటే హీనంగా చూస్తారని అతనికి తెలుసు. అమెరికన్లు జర్మను యుద్ధఖైదీలను తనకంటే ఎక్కువ గౌరవంతో చూడడం అతను గమనించాడు అదే సమయంలో అతడు ఒక మానవుడుగా స్వదేశంలోకంటే దూర దేశాలలోనే చాలా స్వేచ్ఛగా వున్నాడు.

స్వదేశం! ఆ మాట తల్చుకుంటేనే నిరాశ ఆవహిస్తుంది భూతం పట్టుకున్నట్టుంటుంది యుద్ధరంగంలో అన్ని కష్టాలు సహించి స్వదేశానికి తిరిగివస్తే ఆ పౌరునిగతి ఏమౌతుందో మీరు ఆలోచించాలి ఉద్యోగంకోసం కాళ్లు అరిగే లాగాతిరగాలి తలదాచుకోడానికినీడను వెతుక్కోవాలి. నీగ్రోలకోసం ప్రత్యేకం పడపే బస్సులలోనే ప్రయాణం చేయాలి. "తెల్లవారికి" "నల్లవారికి" అనే బోర్డులను చూడాలి. తన భార్య ముఖంలోకే చూడాలి. తన కొడుకు ముఖంలోకే చూడాలి. ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా అని భేదంచూపే రాజకీయ ఉపన్యాసాలను వినాలి.

ఇదంతా ప్రపంచంలోకెల్లా ధనవంతమైన, స్వేచ్ఛాయుతమైన దేశంలో, 20వ శతాబ్దపు అర్ధభాగంలో జరుగుతోంది అది చూస్తే మీలో కలగగల భయంకరమైన హృదయ పరివర్తనలోనే దుష్టులచే నాగరికత నాశనం గావింపబడదనే గుర్తింపు కూడా ఇమిడి వుంటుంది. మనుష్యులు దుష్టులు కాన పరంలేదు. వీరికివారైనా చాలు అమెరికన్ నీగ్రో ఒక ప్రత్యేకమైనమనిషి అటువంటి వారింకెక్కడా లేరు. అతనికి వంశ పురుషులూ లేరు. ప్రతి అమెరికన్ నీగ్రోకు వుండే పేరు ఒక తెల్ల దొరకు సంబంధించిన పేరే అసేది నిజం నేనే వున్నాను. నా పేరు బాల్డ్విన్. నేను మా ఆఫ్రికన్ జాతి వారిచే అమ్మివేయబడి అయినా వుంటాను. లేదా బాల్డ్విన్ అనే క్రిస్టియన్‌చే ఎత్తుకొని పోబడి అయినా వుంటాను. అమెరికన్ నీగ్రో అంటే ఎత్తుకు రాబడి పశువులాగ విక్రయింపబడి, పశువులాగానే చూడబడే వాడన్నమాట. ఈనాడు చట్టరీత్యా విముక్తుడైన వంద సంవత్సరాల తరువాత కూడా అమెరికన్ రెడ్ ఇండియన్లుమినహా అతడు దేశంలో అత్యంత గర్హుడైన వ్యక్తిగానే వుండి పోయాడు ఇప్పుడు అమెరికన్ రాజకీయ సాంఘిక వ్యవస్థలో తీవ్రమైన మార్పులు రానిదే నీగ్రోల పరిస్థితిలో నిజమైన మార్పు వచ్చే అవకాశమేలేదు తెల్ల అమెరికన్లు ఆ మార్పులను తీసుకురావడానికి కేవలం అయిష్టులుగా వుండటమేకాదు. ప్రధానంగా వారు వాటినిగురించి పూహించనైనా లేకపోతున్నారు.

జేమ్స్ బాల్డ్విన్
(అమెరికన్ నీగ్రో రచయిత)

వారంత సోమరిపోతులై పోయారు. మరో విషయం కూడా చెప్పాలి. తెల్ల అమెరికనుల మంచితనంలో నీగ్రోలకు ఎంతమాత్రం నమ్మకంలేదు.

అమెరికన్ రిపబ్లిక్ నీగ్రోలకు స్వాతంత్ర్యం ఇచ్చేటంత పరిపక్వతను ఎప్పుడూ పొందలేదు. తెల్ల అమెరికన్లు అటువంటి సూచనలతోనే సంతృప్తి పడ్డారు. ఇప్పుడవి "జ్ఞాపకచిహ్నాలు" గా వర్ణింపబడుతున్నాయి. పాఠశాలల్లో నల్లవారిని చేర్చుకోరాదని అంటే అది శిక్షార్హమవుతుందని 1954 లో సుప్రీంకోర్టు యిచ్చిన నిర్ణయానికి తెల్ల అమెరికన్లు తమ్ము తామే అభినందించుకుంటున్నారు. దానికి వ్యతిరేకంగా దేశంలో జరిగే సంఘటనలను గురించి కొండంత సాక్ష్యంవున్నాకూడా వారు అది తమ హృదయ పరివర్తనకు రుజువని అనుకుంటున్నారు. అది పురోగమనం అనికూడా అంటున్నారు.

బహుశా "పురోగమనం" అనే మాటకు ఎవరెలాంటి అర్థం తీస్తారో అనే దానిమీద అంతా ఆధారపడి వుంటుంది. నాకు తెలిసినంతవరకు ప్రచ్ఛన్న యుద్ధపుపోటీ మూలంగాను ఆఫ్రికా స్వతంత్రం సంపాదించిందనే కారణం వల్లనూ కాకపోతే యీ సదుపాయం కూడా కలుగజేయబడి వుండేది కాదని చాలా మంది నీగ్రోల నమ్మకం.

అమెరికన్ నీగ్రోల గత మంతా ఏమిటి? ఉరితీయబడటం, తుపాకీతో కాల్చి చంపబడటం, చిత్ర హింసలకు గురికావడం. నిర్వీర్యులు కావడం. శిక్ష హత్యలు స్త్రీలకు మాన భంగాలు మరణం. అవమానం. అహర్నిశాలూ భయం. నరనరాలకు పట్టిన భయం కాను బ్రతికి వుండడానికి అర్హుడనేనా అనే సందేహం తన భార్యను గురించి విచారం వారికి తన రక్షణ అవసరమని తెలుసు కాని కాను వారిని రక్షించలేడు మరోవైపున ఆగ్రహం. ద్వేషం. తెల్ల వారిపై అతని ద్వేషం ఎంత ఎక్కువగా వుందంటే తరచు అది తనకే తన వారికే వ్యతిరేకంగా పరిణమించేది ప్రేమ. విశ్వాసం, సంతోషం ఇవి అతనికి అసంభవమయ్యేటట్టు చేసింది ఈ గతం. ఒక మానవ చిహ్నాన్ని. మానవ అధికారాన్ని పొందించడానికి తెల్లవారి ధృవ పర్యడానికి జరిగే యీ అంతులేని పోరాటం ఎంత ఘోరమైనదైనా నాచాలా మనోహరమైనది బాధలు పడాలని నేనడంలేదు. కాని బాధలు పడలేని వారు పైకిరారు. తామెవరో ఎన్నటికీ తెలుసుకోజాలరు

క్లుప్తంగాను అసంపూర్ణంగాను ఇవ్వబడిన ఈ జీవితం నీగ్రోలు తరతరాలుగా అనుభవిస్తున్నదే. ఆ జీవితాన్ని వారెలా సహించారో, జన సమర్థంలో సందు చేసుకుంటూ బడికి నడిచిపోగల చిన్న పిల్లలను వారెలా కన్నారో పరిరక్షించడానికది సహాయపడుతుంది. ఈ దేశంలోని నీగ్రోలు ఇంతవరకు చేస్తున్నట్టుగా తెల్లవారి ఆధిక్యత అనే శక్తివంతమైన కోటపై ఎడతెగకుండా దాడిసాగించాలంటే దానికి బ్రహ్మాండమైన శక్తి, యుక్తి కావాలి.

ఒక పాఠశాల పెట్టుకోవడానికి ఇంటికోసమో, కొత్త పుస్తకంకోసమో, సత్రంలో పక్కకోసమో, పక్క సందులగుండా నడిచిపోతూ దొడ్డి మార్గాల ద్వారా ప్రవేశిస్తూ, "ఔనయ్యా" "లేదమ్మా" అంటూ వుండే నల్లజాతి స్త్రీ పురుషుల

(మిగత 8వ కాలంలో)

షేక్స్‌పియర్ గురించి వాద ప్రతివాదాలు

షెక్స్‌పియర్, షేక్స్‌పుర్, షేక్‌పియర్, షాక్స్‌బర్డ్-ఏ పేరునైనా వాపిలవండి- ఆ వ్యక్తి నాలుగు వందల సంవత్సరాల కిందట జన్మించినాడు. ఈనెల 23 నుంచీ ఆకవి 400 వ జన్మదినోత్సవాలు జరుగుతవి. అయితే షేక్స్‌పియర్ మహాకవి జన్మస్థలం స్ట్రాట్‌ఫర్డ్ ఆన్-ఆవన్ అనే వాదనను ఆమోదించని వారికి ఈ ఉత్సవాలు అంతగా నచ్చవు. షేక్స్‌పియర్ ఆంగ్లేయుడు కాడంటూ గ్రంథాలకు గ్రంథాలు వ్రాసినారు. మరి ఈ ఉత్సవాల సందర్భంలో జరిగే ప్రదర్శనలలో ఆ గ్రంథములను చూపించరు.

ఇంతకూ ఆ కథలేమిటి? క్లుప్తంగా పరిశీలించుదాము.

ఆర్. సి. చర్చిల్ వ్రాసిన "షేక్స్‌పియర్ అండ్‌హిజ్ పెటర్స్" అనే గ్రంథం 1958లో ప్రచురితమైనది. షేక్స్‌పియర్ గురించి ప్రచారంలో ఉన్న వివిధ వాదనలనూ ఈ పుస్తకంలో ప్రస్తావించి చక్కగా ఖండించారు. ఈ గౌరవంకోసం 57 గురు వ్యక్తులు తంటాలుపడినట్లున్నది ఆ పుస్తకంలో.

సమంజసమైన ప్రాతిపదిక

షేక్స్‌పియర్ మహాకవి జన్మస్థలం స్ట్రాట్‌ఫర్డ్-ఆన్-ఆవన్ కాదు [అనే మేధావుల కోసకు చెందను నేను. అంత మాత్రాన స్ట్రాట్‌ఫర్డ్ ఆన్ ఆవన్ సిద్ధాంతం సందేహానికి ఆస్కారం లేకుండా రుజువైనదని అనడంలేదు. కాని సమంజసమైన ప్రతిపాదన అంటున్నాను. మిగతా సిద్ధాంతాలన్నీ నమ్మడానికి సాధ్యం కాకుండా ఉన్నట్టివి.

మేధాశక్తికి అవధులుండవు. స్వయంశక్తి గలదని ఈఅంశమును గురించి ఇంతవరకూ జరిగిన వాదోపవాదాలవల్ల విశదమైనది. అద్భుతమైన అన్నిరచనలు కావ్యాలూ బలహీనమూ విచారగ్రస్థమూ వైక్లవ్యం పొందిన వాడూ అయిన బిరోవెన్ సృష్టి అనడం వింతగానే ఉంటుంది.

ఆశ్చర్యంలేదు!

వార్‌విక్ షైర్ గ్రామంలోనుంచి షేక్స్‌పియర్ కవితాస్రవంతి ప్రవహించడంస్ట్రాట్‌ఫర్డ్ వాదనమన్నట్టి లేకుండేవారికి కలిగించినట్టి ఆశ్చర్యం కలిగించదునాకు, షేక్స్పియర్ మహాకవిపాండిత్యం గానీ, సహానుభూతి గానీ ఆశ్చర్యం కలిగించవు నాకు.

షేక్స్పియర్ రాజదర్బారులోని వాడై ఉండాలి. లేదపోతే దర్బారు జీవితాన్ని అంత ఖచ్చితంగా వర్ణించగలిగి ఉండేవాడు కాడని "స్ట్రాట్‌ఫర్డ్ వ్యతిరేకులు" చేసేవాదన రెండువ్యాఖ్యలకు కారణమవుతున్నది. రాజదర్బారు గురించిషేక్స్పియర్ సేనచిత్రణగురించి "శేషప్ప అయ్యర్ అనే భారతీయుడు కరాచీకి వలస వెళ్ళి షేక్ పీర్ అని పేరు మార్చుకున్నాడు. కరాచీనుంచి ఇంగ్లండ్‌కు వెళ్ళి షేక్స్‌పియర్ అయినాడు" అని 1958 నవంబరులో భారతీయ విద్యావేత్త ఒకరు పంపిన కథను మ్యూజిలెండ్- "క్రైస్ట్ చర్చిస్టార్ సన్" పత్రిక "దిబర్డ్ అఫ్ బాంబే" అనే శీర్షికన ప్రచురించినది.

తీర్పు చెప్పడానికి ఆయా అంశాలు వారికి తుణ్ణంగా తెలిసివుండాలి. లేదా దేశ కాలపరిస్థితులను ఆకళింపుచేసుకునే కవి అవగాహన శక్తికి వారి దృష్టిలో విలువ ఏమీ లేకుండా పోవాలి.

షేక్స్పియర్‌తో సంబంధమేమీ లేకపోయినదే అయినా ఉపయోగపడుతుంది కనుక ఒక ఉదాహరణ చెబుతాను.

అతిథిగా శ్రీ మాక్మిలన్ హాజరైన ఒక విందుకు నా స్నేహితుడొకడు హాజరైనాడు. గ్రామాలలోని కలవారిఇంట వాతావరణం, మత ప్రచారకులలో నిత్యం పనిచేసేవారి ఆదరణ, ఆ విందు ఏర్పాటు ఆ విందులో పాల్గొనే వారి ప్రవర్తన అన్నీ నా స్నేహితుడికి ఆశ్చర్యం కలిగించినవి. ఆ విందులో పాల్గొనే వారి ప్రవర్తన

ధరల సమస్య పట్ల ప్రభుత్వం ఉదాసీనవైఖరి వహించరాదు

నగర కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 20

నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ, సర్వసభ్య సమావేశంలో ఆయనకు దఖలు పరచిన అధికారములను పురస్కరించుకొని ఇవ్వాళ నగరకాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులను నామినేటుచేశారు.

శ్రీయుతులు నరేందర్‌జీ, కేశవ ప్రసాద్ మిశ్రా, శాసన సభ్యుడు ఎం. ఎం. హాషీం, కె. నరహరిరావు, శ్రీమతి సీతాయుధ్‌వీర్ (ఉపాధ్యక్షులు) రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ బాసుదేవనాయక్ (కోశాధికారి).

కార్యవర్గ సభ్యులు

కార్యదర్శులు. శ్రీయుతులు వేద ప్రకాశ్ దుసాజ్, రాజలింగయ్య.

ఇతర సభ్యులు: శ్రీయుతులు కె. సీతయ్యగుప్త ఎం. ఎల్. వి. బి. సాందేక్ ఎం. ఎల్. వి, అబు యూసఫ్ ఎం. ఎల్, సి. అన్నం విశ్వనాథరావు, ఎం, ఆర్. శ్యామరావు, ఎస్. ఆర్. వెంకటేశం, పుల్లాలాంపై ద్య. మహమ్మద్ ఖాదర్ ఖాన్, సయ్యద్ రహమత్‌అలీ, బి. సత్యనారాయణ, కె.ఆర్. కృష్ణస్వామి శ్రీమతి సరోజినిరెడ్డి.

నూతన కార్యనిర్వాహక సభ్యులు వేటి మండి అధికారం స్వీకరిస్తారని శ్రీ ఎర్రం సత్యనారాయణ ప్రకటించారు.

నేటి సివిల్ బోర్డు సభ్యుల ఎన్నికలు జరిపే నిమిత్తం ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5 గంటలకు గాంధీ భవన్‌లో నగర కాంగ్రెస్ కమిటీ సర్వ సభ్య సమావేశం జరుగుతుంది.

మునిసిపల్ ఎన్నికలలో పాల్గొనదలచిన కాంగ్రెస్ అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారములను ఏప్రిల్ 30వ తేదీలోపల సంపాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

నిర్దిష్ట చర్యలు అవసరమని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 20 (పి. టి. ఐ)

ఆహారధాన్యాల ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన, సరైన చర్యలు గైకొనడం అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

ఆహారధాన్యాల ధరల పెరుగుదలను ఏ ప్రభుత్వము కూడా చేలికగా చూడజాలదని ఆయన అన్నారు.

ఆంధ్ర వాణిజ్యమండలి విందు సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న దేశంలో ధరల పెరుగుదల అనివార్యమనీ, అయితే ధరల పెరుగుదల ఒక పరిమితిని దాటిన పక్షంలో ప్రణాళికా పథకాలు విఫలం కాగలవని అన్నారు.

కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ఈ సమస్యను పరిగా పరిశీలించి నిర్దిష్టమైన, సరైన చర్యలు గైకొనడం అవసరమని ఆయన చెప్పారు.

కాలమే అన్ని సమస్యలను సర్దుబాటు చేయగలదన్న ధోరణిలో ఊగిసలాట విధానం అవలంబించి ప్రయోజనం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కేంద్ర ఆహారశాఖ మంత్రి, దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆహార శాఖ మంత్రుల సమావేశం ధరల పెరుగుదలను అరికట్టే విషయమై నిర్దిష్టమైన నిర్ణయాలు గైకొనగలదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

అటు ఉత్పత్తిదారుకు కాని ఇటు వినియోగదారుకుగాని సంతృప్తిగాలేని పరిస్థితిని ప్రభుత్వం ఎదుర్కొంటున్నదని చెబుతూ, వ్యవసాయదారుకు గిట్టుబాటు ధర లభించే విధంగా చూడడానికి ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తున్నదనీ, అయితే అదే సమయంలో వినియోగదారులకు ఆహార భాగ్యాలు చౌక ధరలకు లభించే విధంగా చూడడంకూడా ప్రభుత్వ అభిమతమని అన్నారు.

భువనేశ్వర్ తీర్మానాలు

రైస్‌మిల్లులను జాతీయం చేయాలని భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ తీర్మానాన్ని ప్రస్తావించి, "క్రమంగా" దీనిని అమలు జరపడానికి సంకల్పించినట్లు చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినంత వరకు, తీవ్రమైన చర్య ఏదీ గైకొనడానికి ప్రభుత్వం సిద్ధంగాలేదని ఆయన అన్నారు

సమస్యను సూక్ష్మంగా పరిశీలించి, వీలయినంత ఎక్కువమంది సలహా పొంది తగిన చర్య గైకొనడానికి ప్రభుత్వం యత్నిస్తుందని ముఖ్య మంత్రిచెప్పారు.

వర్తకులు తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించి, వినియోగదారులు, ఉత్పత్తిదారులనుండి ఫిర్యాదులు లేనిపక్షంలో ప్రభుత్వం జోక్యం కల్పించుకో వలసిన అగత్యం ఏర్పడదని ఆయన అన్నారు,

విద్యుచ్ఛక్తి కొరత

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నందుకు కారణాలు పెర్కొంటూ విద్యుచ్ఛక్తి కొరత ముఖ్య కారణమని అన్నారు. అందువల్ల విద్యుచ్ఛక్తి పథకాలకు గాను ప్రభుత్వం మూడవ ప్రణాళికలో కేటాయింపును 64 కోట్ల నుండి 88 కోట్లకు పెంచించినదని చెప్పారు.

మూడవ ప్రణాళికాంతానికి రాష్ట్రంలో 600 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశాభావం ప్రకటించారు.

47కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నాలుగవ ప్రణాళికాంతానికి పూర్తి కాగలదని ఆయన చెప్పారు.

చేక్‌చంద్ కమిటి సిఫారసులకు గీత పారిశ్రామికుల హర్షం

హైదరాబాద్, ఏప్రిల్ 20 (ఎ ఎన్. ఎస్)

మద్యనిషేధంపై నాచేక్‌చంద్ కమిటి చేసిన కొన్ని సిఫారసుల పట్ల ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక సంఘం సంతృప్తిని ప్రకటించింది.

"ప్రభుత్వం సంకల్పించే పక్షంలో ఆంధ్రప్రాంతంలో తాటికల్లు సులువుగా లభించేటట్టు చేయవచ్చునని, ఆంధ్రప్రాంతానికి సంబంధించినంతవరకు మద్య నిషేధవిధానాన్ని సడలించడానికి ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరం ఉండకూడదని" గీత పారిశ్రామిక సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు

ఆంధ్రప్రదేశ్‌లో మద్యనిషేధ విధానం కొనసాగింపుపై పరిశీలనకు నియోగించబడిన స్వర్గీయ కొంతి వెంకటరామమూర్తి కూడా యిటువంటి సిఫారసును చేశారనికూడా పైన పేర్కొనిన ప్రతినిధి అన్నారు.

చేక్‌చంద్ కమిటీ చేసిన సిఫారసులు రాష్ట్ర ప్రభుత్వానికి చేరిన విమ్మట, గీత కార్మికులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి, స్వర్గీయ కొంతిరామమూర్తి నివేదికను దృష్టిలో నుంచుకొని ఒక నిర్ణయానికి రాగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు. ప్రత్యేకంగా ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధ విధానం విఫలమైందని ఆయన మాచించారు.

తెలంగాణాలో మద్యనిషేదం అమలులో లేనందువల్ల, ఆంధ్రప్రాంతంలో కూడాఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిమైన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాయకత్వం క్రింద ప్రభుత్వం మద్యనిషేధ నిబంధనలు సడలిస్తూ నూతన విధానాన్ని రూపొందించాలని ఆయన కోరారు.

ఇట్టి విధానాన్ని రూపొందించటం వల్ల రాష్ట్రాదాయం కూడా వృద్ధి కాగలదని ఆయన చెప్పారు: కొద్ది సంవత్సరాల నుండి రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష వర్గాల వారు ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దు చేయాలని కోరుతున్న విషయం ఆయన పునరుద్ఘాటించారు.

మోమిన్‌పేట, మైకవనంపల్లికి విద్యుత్సరఫరా

(ఆంధ్రభూమి విలేకరి)

వికారాబాద్, ఏప్రిల్ 20

రాష్ట్రప్లానింగు, సంఘాయతీరాజ్ శాఖమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఈ నెల 17న మోమిన్‌పేట, మైకవనం పల్లి గ్రామాల విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ గ్రామాలు వికారాబాద్‌కు 16 మైళ్ళదూరంలో ఉన్నాయి.

డాక్టర్ చెన్నారెడ్డి విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం జరుపుతూ ప్రజలు వ్యవసాయావసరముల నిమిత్తం విద్యుచ్ఛక్తిని ధారాళంగా వినియోగించుకోవాలని గ్రామాలలో చిన్న పరిశ్రమలను స్థాపించాలని చెప్పారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యములను కలిగించటం వల్లను, మంచి నీటిని సరఫరా చేయటం వల్లను అధికంగా ఆహార ధాన్యములను పండించవచ్చును. విద్యుత్సరఫరాలో తరచుగా ఏర్పడే అంతరాయముల వల్ల గ్రామీణ ప్రాంతాలలోని పరిశ్రమలకు నష్టం కలుగుతున్నందుకు, ఆ ప్రాంతాలలోని వ్యవసాయోత్పత్తి తీడిస్తున్నందుకు మంత్రి విచారం ప్రకటించారు.

పరిగి, వికారాబాద్, తాండూరు, మోమిన్ పేటలకు చెందిన స్వర్ణకార కుటుంబీకులకు ప్రారంభంలో రాష్ట్ర మంత్రి వికారాబాద్‌లో రుణాలుపంచి పెట్టారు. ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, స్వర్ణకార కుటుంబీకులు చిన్న పరిశ్రమల కార్యక్రమాన్ని అనుసరించటం ద్వారా విశేష ప్రయోజనం పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. స్వర్ణకారులు పారిశ్రామిక సహకార సొసైటీలను ఏర్పరచుకోవాలని డాక్టర్ చెన్నారెడ్డి సూచించారు బంగారం కంటోళ్ళు ఉత్తరుపు దేశంలో నూతన విప్లవ దృక్పథానికి దోహదం కలిగిస్తూందని మంత్రి చెప్పారు.

"ప్రపంచంలో ఏ దేశమైనప్పటికీ బంగారు ఆభరణాలపైనే ఆధారపడి లేదు. భారత దేశంలో కొన్ని అతుల మణుగుల బంగారం ఆభరణాల రూపంలో వుంది." దేశం అభ్యున్నతి మార్గంలోపురోగమిస్తున్నప్పుడు,ప్రజలు కూడా ఆధునిక దృక్పథానికి అలవాటు పడి కొంత మేరకు త్యాగం చేయవలసి వుంటుంది.

ప్రారంభంలో విశాఖపట్నం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ముద్దా వీరమల్లప్ప, రాష్ట్రమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి స్వాగతం చెప్పారు.

మోమిన్ పేట బ్లాకునకు చెందిన మైకవనంపల్లి గ్రామంలో మోమిన్ పేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎ లాల్ రెడ్డి విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం జరిపారు. ఆయన మంత్రికి స్వాగతం చెపుతూ ప్రజలకు మంచినీటి సౌకర్యం. నీటి వనరుల పదుపాయములు, రోడ్ల విస్తరణ సమకూరినవాడు వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడగలదని అన్నారు.

హైదరాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ భోజరెడ్డి మోమిన్‌పేటవద్ద విద్యుత్సరఫరాకు ప్రారంభోత్సవం జరుపుతూ గ్రామ ప్రజల కృషిని అభినందించారు.

ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రెసిడెంటు శ్రీ ఎస్. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

పార్లమెంట్ సభ్యుడు శ్రీ పున్నయ్య (ఖమ్మం), పార్లమెంటు సభ్యుడు శ్రీ రఘోత్తమరెడ్డి, జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ మాణిక్ రావు, సర్పంచ్ శ్రీ, కాజాసాహెబ్ ఈ సందర్భంలో ఉపన్యసించారు.

మండల కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ రామచంద్ర వందన సమర్పణ చేశారు. మంత్రి గౌరవార్థం విందును ఏర్పాటు చేశారు.

కుటీర పరిశ్రమల అభివృద్ధికి నిధుల కేటాయింపు

డాక్టర్ లక్ష్మీనర్సయ్య ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 20 (ఎ. ఎన్. ఎస్)

చిన్న పరిశ్రమలను, కుటీర పరిశ్రమలను అభివృద్ధిచేయటానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి ఈ లక్ష్యసిద్ధికి అవసరమైన నిధులను కేటాయించిందని ఇవ్వాళ రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి డాక్టరు ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఇక్కడ చెప్పారు.

ఇవ్వాళ సాయంత్రం ఖమీర్ బాగ్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ సబ్బు ఉత్పత్తిదారుల సంఘం ప్రథమ వార్షికోత్సవంలో మంత్రి ప్రసంగిస్తూ పైవిషయం వెల్లడించారు. సంఘాధ్యక్షుడు శ్రీ జోషీ, మంత్రికి స్వాగతం చెప్పారు.

ఇంగ్లీషు బోధనపై అధ్యయన బృందం

గోకక్ అధ్యక్షతన ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20

పాఠశాలల స్థాయిలో ఇంగ్లీషు భాషాబోధన సమస్యను పరిశీలించటానికి హైదరాబాద్‌లోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శ్రీ వి. కె. గోకక్ అధ్యక్షతన ఒక అధ్యయన బృందాన్ని ఏర్పాటు చేశారు.

యూనివర్సిటీ స్థాయిలో ఇంగ్లీషును బోధనా భాషగా తొలగించినప్పుడు స్కూలు విద్యలో ఇంగ్లీషు స్థానాన్ని గూర్చి కూడా వీరు పరిశీలిస్తారు.

ఈ అధ్యయన బృందం తన నివేదికను ఆరు నెలలోపుగా సమర్పిస్తుంది.

ఈ అధ్యయన బృందంలోని ఇతర సభ్యులు: ఎ.ఇ.టి. జారో, సి.ఎస్. ఖండారి (అలహాబాద్) అంజుమన్-ఇస్లామ్ కేంద్ర కార్యదర్శి శ్రీమతి ఎ.ఆర్. దావూద్, (బొంబాయి) లిటిక్ కౌన్సిల్‌కు చెందిన శ్రీ కె.ఎం. ఉరే (న్యూఢిల్లీ)

కాశ్మీర్‌లో ఎట్టి పరిస్థితినైనా రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొనగలదు

కాంగ్రెస్‌పార్లమెంటరీ పార్టీ ఇష్టాగోష్ఠి సమావేశంలో శ్రీ సాదిక్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 (పి.టి ఐ)

కాశ్మీర్ ప్రధాని శ్రీ బి యం.సాదిక్ ప్రధాని నెహ్రూతో మధ్య నేటి సాయంత్రం జరిగిన సమావేశంలో కేంద్ర నాయకులలో ఆయన చర్చలుపూర్తయినాయి.

శ్రీ సాదిక్ శనివారంనాడు ఢిల్లీ వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూతో కలుసుకోవడం ఇది రెండవసారి. అంతకుముందు ఆయన శ్రీ వి. కె. కృష్ణ మీనన్‌ను కలిసికొన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సభ్యుల ఇష్టాగోష్ఠి సమావేశంలో శ్రీ సాదిక్ మాట్లాడుతూ, షేక్ అబ్దుల్లా మూలంగా రాజకీయ రంగంలో ఉత్పన్నం కాగల సమస్యలు నైనా ఎదుర్కోగలమని, రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ విశ్వాసంతో కలదని చెప్పారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో పరిస్థితి సరి అయినప్పటికీ, షేక్ అబ్దుల్లా విడుదలైనప్పటి నుండి చేస్తున్న ప్రసంగాలను ప్రస్తావించి, ఆయన కోరుతున్నదేమిటో ఎవరికీ స్పష్టంగా బోధపడడం లేదని శ్రీ సాదిక్ అన్నారు. ఈ సమస్యపై ఏ విషయాన్ని ఇప్పుడు ఇదమిత్థంగా చెప్పలేము. షేక్ అబ్దుల్లా త్వరలో ఢిల్లీ రానున్నందున సభ్యులు తమకు తాముగా ఒక అభిప్రాయానికి రావచ్చునని శ్రీ సాదిక్ అన్నారు.

రాష్ట్రంలో పరిస్థితిగురించి ఆందోళన చెందవలసిన అస్కారంలేదని కాశ్మీర్ ప్రధాని చెప్పినట్టు సమావేశ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కాశ్మీర్‌లో మార్పులు ఏవీ సంభవించలేదు. పరిస్థితి ఇదివరకు ఎట్లున్నదో ఇప్పుడూ అదే విధంగా ఉంది. ఇక ముందు కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంటుంది. శాంతి భద్రతలకు భంగం ఏర్పడిన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్య గైకొనగలదు అని శ్రీ సాదిక్ వివరించారు.

షేక్ అబ్దుల్లా ప్రసంగాలను గురించి వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని బలపరుస్తూ షేక్ అబ్దుల్లా మాట్లాడగలరని ఆయనను విడుదల చేసినప్పుడు ఎవ్వరూ ఆశించలేదని శ్రీ సాదిక్ చెప్పినట్టు తెలుస్తున్నది. షేక్ అబ్దుల్లా ప్రసంగాలలో కొన్ని అంశాలు రాష్ట్రప్రజలకు అనుకూలంగాలేవు. అయితే మతసామరస్యం మొదలైన కొన్ని. మంచి విషయాలుకూడాఆయన ప్రసంగాలలో వున్నాయి అని అన్నారు శ్రీ సాదిక్.

తాను పాకిస్తాన్‌కు అనుకూలుడనని షేక్ అబ్దుల్లా ఇంతవరకు చెప్పలేదనీ, స్వయంనిర్ణయాధికారమన్నది ఒకసాధనం మాత్రమే కాని లక్ష్యం కాదని ఆయన చెప్పారనీ, సమస్యపరిష్కారానికి ప్లెబిసైట్ అనివార్యం కాదనికూడా ఆయన అన్నారని శ్రీసాదిక్ చెప్పారు ఇట్టి ప్రకటనలవల్ల ఆయన కోరికపట్టే ఎవ్వరికీ అర్థంకావడంలేదని శ్రీ సాదిక్ అన్నారు.

రాష్ట్రంలో ఎన్నికల విషయమై షేక్ అబ్దుల్లా తన ప్రసంగాలలో ప్రస్తావించారు. రాజ్యాంగ నిర్మాణ సభకు జరిగిన ఎన్నికలు మాత్రమే ప్రస్తుతం పరిశీలనాంశం షేక్ అబ్దుల్లా పర్యవేక్షణ క్రిందనే రాజ్యాంగ నిర్మాణ సభ ఎన్నికలు జరిగాయి.

రాజ్యాంగ నిర్మాణ సభ నిర్ణయాల పట్లనే షేక్ అబ్దుల్లా ఇప్పుడు ఆక్షేపణ తెలుపుతున్నారు. ఇండియాలోకాశ్మీర్ విలీనీకరణకు 1947 వ సంవత్సరంలో గైకొన్న నిర్ణయాన్ని రాజ్యాంగ నిర్మాణ సభ చట్టబద్ధంగా ధ్రువీకరించింది అని శ్రీ సాదిక్ చెప్పారు.

కాశ్మీర్‌లో ఉన్నది షేక్‌అబ్దుల్లా ఒక్కరు మాత్రమే కాదనీ, వెనుక ఆయనను వ్యతిరేకించినవారుఉన్నారనీ ఆయనతో ఏకీభవించినవారు ఇప్పుడు ఉన్నారని శ్రీ సాదిక్ చెప్పారు.

షేక్ అబ్దుల్లా 11 సంవత్సరాలఅనంతరం తెలుసుండి విడుదలైన కారణంగా ఆయనకు ఘనంగా స్వాగతం సత్కారాలు లభించడం సహజమేనని కాశ్మీర్ ప్రధాని అన్నారు.

కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమన్న పరిస్థితిపై శ్రీ సాదిక్ మాట్లాడుతూ దేశంనుండి ఒక భాగాన్ని వేరుపాటు చేయడానికి పార్లమెంట్‌కు సైతం అధికారం లేదనీ, దేశ ప్రజలు యావన్మంది ఇట్టి సమస్యపై నిర్ణయం గైకొనవలసి ఉంటుందని చెప్పినట్టు తెలుస్తున్నది.

శ్రీ రఘునాథసింగ్ శ్రీ సాదిక్‌కు ధన్యవాదాలు చెపుతూ, ఆయన ప్రశాంత పైఖరి, సహనం, దృఢ సంకల్పం ప్రదర్శించినందుకు సభ్యులు హర్షిస్తున్నారని అన్నారు.

పార్లమెంట్ సభ్యుల నుండి పూర్తి సహకారం లభించగలదని కూడా శ్రీ రఘునాథసింగ్ కాశ్మీర్ ప్రధానికి హామీ ఇచ్చారు.

శ్రీ సాదిక్ రేపు జమ్మూ వెడతారు.

చైనా ఎత్తుగడకు పూర్తిగా సరిపోతున్న వామపక్షసభ్యులచర్యలు

శ్రీ గోవిందన్ నాయర్ విమర్శ

కలకత్తా, ఏప్రిల్ 20

కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ నుండి సస్పెండ్ చేయబడిన వారి కార్యకలాపాలు ప్రపంచ మంతటా కమ్యూనిస్టుపార్టీలలో చీలికలు తీసుకురావడానికి చైనీస్ కమ్యూనిస్టు పార్టీ చేసిన ప్రపంచవ్యాప్త ఎత్తుగడలో పూర్తిగా ఇముడుతాయని పార్టీ కార్యదర్శివర్గం సభ్యుడు శ్రీ ఎమ్. ఎన్. గోవిందన్ నాయర్ చేడిక్కడ అన్నారు,

పత్రికా విలేకరులగోష్ఠిలో మాట్లాడుతున్న శ్రీ నాయర్. ముఖ్యంగా శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, ఎ. కె. గోపాలన్‌వంటి ప్రముఖ సభ్యులు జాతీయ కౌన్సిల్‌కు వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం సాగించడం తమకు బాధాకరంగా ఉన్నదని అన్నారు.

సోవియట్ యూనియన్ చైనా తమ సైద్ధాంతిక పోరాటాన్ని పరిష్కరించుకొన్నా భారత కమ్యూనిస్టు పార్టీలో చీలికలు తప్పవా అని ప్రశ్నించగా ఈ విషయంపై తాము తర్కలో దిగదలచుకోలేదని ఆయన అన్నారు.

అయితే రష్యా చైనా, విభేదాలు పరిష్కారమైనప్పటికీ భారత కమ్యూనిస్టుపార్టీలో అంతరంగిక పార్టీ విభేదాలు ఉండవచ్చునని కూడా ఆయన అన్నారు.

జాతీయ కౌన్సిల్ పార్టీ చీలికలా, లని కోరడంలేదని పార్టీ విచ్ఛిన్న చేయడానికి లేదా పార్టీలో అరాచకం లేవడానికి ఎవరైనా ప్రయత్నించినట్టయితే జాతీయకౌన్సిల్ నిర్ణయాలను ఉల్లంఘించినట్టయితే ఏదో ఒక విధమైన క్రమశిక్షణచర్య అవసరమవుతుందని ఆయన అన్నారు.

ఏప్రిల్ 24, 25 తేదీలలో ఇక్కడ జరగనున్న కమ్యూనిస్టుపార్టీ బెంగాల్ శాఖ కౌన్సిల్ సమావేశం "క్రమశిక్షణకు విరుద్ధమని" అటువంటి సమావేశం ఏర్పాటు చేయడానికి సభ్యులకు అధికారం లేదని శ్రీ నాయర్ అన్నారు.

కాశ్మీర్‌ను ఇచ్చివేసినా మనతో పాకిస్తాన్ తగవు పరిష్కారం కాజాలదు

సమస్య మూల విధానాలకు సంబంధించినదని బొంబాయి సభలో ఛాగ్లా వివరణ

బొంబాయి, ఏప్రిల్ 20

పాకిస్తాన్ చైనాలతో కుదుర్చుకునే ఏ పరిష్కారమైనా ఇండియా గౌరవానికి అనుగుణంగా ఉండాలని కేంద్రవిద్యా మంత్రి శ్రీ యమ్. సి. ఛాగ్లా నేడిక్కడ అన్నారు.

శాంతియుత, గౌరవ ప్రదమైన పరిష్కారాన్ని కుదుర్చుకోవాలన్న సిద్ధాంతానికి ఇండియా కట్టుబడిఉన్నది. గనుకనే ఆదేశాల ప్రస్తుత వైఖరి కొనసాగినంతకాలం ఏ ఒక్క దేశంతో కూడా ఇండియా సంప్రతింపులు ప్రారంభించలేకపోతున్నదని ఆయన అన్నారు.

అంతర్జాతీయ సామరస్య కేంద్రం ఏర్పాటుచేసిన ఒక విందు సమావేశంలో మాట్లాడుతూ ఛాగ్లా పై విధంగా అన్నారు.

ఈ సందర్భంలో పాకిస్తాన్ గురించి ప్రస్తావిస్తూ శ్రీ ఛాగ్లా కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు ఇచ్చి వేసినట్టయితే ఆ దేశంతో ఇండియా బాధలన్నీ తీరిపోగలవని భావించేవారు కొందరున్నారని ఇదివేవలం, దురాలోచనే కాగలదని ఆయన అన్నారు. కాశ్మీర్‌తో ఇండియా పాకిస్తాన్‌ల మధ్య విభేదం ముగియదు. సరికదా పాకిస్తాన్ ఈనాడున్న విధంగాఉన్నంత కాలం ఈ సమస్యలు కొనసాగుతూనే ఉంటాయి అని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో మత ప్రాతిపదికపై ఏర్పడినప్రభుత్వం ఉన్నంతకాలంలౌకిక వ్యవస్థకల భారతదేశంతో సంఘర్షణ పడుతూనే ఉంటుంది అని ఆయన అన్నారు.

కాశ్మీర్ ఇండియా లౌకిక విధానాని పరీక్షవంటిది. దానిని మారకంగా ఇచ్చివేయడానికి వీలులేదు అని ఛాగ్లా అన్నారు.

చైనా-ఇండియా వివాదం

చైనా ఇండియా వివాదాన్నిగురించి ప్రస్తావిస్తూ శ్రీ ఛాగ్లా చైనా శాంతి కాముకత్వానికి కొలంబో ప్రతిపాదనలను నిర్నిబంధంగా ఆమోదించడమన్నది పరీక్షవంటిదని శ్రీ ఛాగ్లా అన్నారు.

ఇది ఇక్కడో చౌకీ అక్కడో చౌకీకి సంబంధించిన సమస్యకాదు.

ప్రపంచశాంతి గురించి మాట్లాడుతూ ఛాగ్లా ధనిక, బీద దేశాలమధ్య,జాతుల మధ్య మత, వర్ణాల కారణంగా విచక్షణ చూపబడుతూ ఉన్నంతకాలం ప్రపంచ శాంతి సుస్థిరంగా ఉండజాలదని అన్నారు.

స్వదేశంలోచైనా,విదేశాలలోచైనా మనిషి గౌరవం కాపాడడం అవసరమని ఆయన అన్నారు.

అంతకుముందు మాట్లాడిన మహారాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ రఫీక్ జకరియా, షేక్ అబ్దుల్లా ప్రసంగాలను ఖండించారు. డాక్టర్ ఎ పి. కాలిగా ఛాగ్లాను ప్రశంసించారు.

పి. యస్. పి. నాయకుల అరెస్టుపట ప్రేమ్‌భాసిన్ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 (పి. టి. ఐ)

కలకత్తాలో నిన్న ప్రజాసోషలిస్టు పార్టీ, ఫార్వర్డ్‌బ్లాక్ నాయకులను అరెస్టు చేసినందుకు ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్ నేడు ఆక్షేపణ తెలిపారు.

తూర్పు పాకిస్తాన్‌కు బొగ్గు మొదలైన పరుకులు రవాణాకాకుండా నిరోధించేనిమిత్తం, రైలుమార్గంపై జైళ్ళాయిపునమ్మె వారు ప్రారంభించడానికి ముందు ఈ అరెస్టులు జరిగాయి.

పాకిస్తాన్ మైనారిటీల సమస్య, సత్వరంగా వారికి పునరావాసం కల్పించవలసిన అగత్యం మొదలైన తక్షణ సమస్యలపై దృష్టిని కేంద్రీకరించడంద్వారా, "పాక్ మైనారిటీల రక్షణ సమితి"కి చెందిన నాయకులు దేశానికి నిర్మాణాత్మకమైన సేవచేస్తున్నారనీ, అట్టివారిని అరెస్టుచేయడం జరిగినదని శ్రీ ప్రేమ్‌భాసిన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పాక్ మైనారిటీల భద్రతకు తగిన చర్యలు గైకొనవలసినదిగాపాక్ మైనారిటీల రక్షణ సమితి నెలరోజులుగా ఆందోళన సాగిస్తున్నదనీ, శాంతియుతంగా సాగుతున్న ఉద్యమాన్ని అణచివేయడం ఆందోళిత ప్రజల అనుమానాలను తొలగించడానికి తోడ్పడబోదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పి, యస్. పి. నాయకుడు, పాక్ మైనారిటీల రక్షణ సమితిప్రతినిధిఅయిన ప్రొఫెసర్ సమర్‌గుహ మరొక ప్రకటనలో, తూర్పుపాకిస్తాన్ మైనారిటీలపట్ల భారత ప్రభుత్వ ఉదాసీనత వైఖరికి వ్యతిరేకంగాపశ్చిమబెంగాల్ ప్రజల ఆందోళనకు అరెస్టులు, నిరంకుశచర్యలు అడ్డం పెట్టజాలవని పేర్కొన్నారు.

సదాశివపేట మునిసిపల్ ఛైర్మన్ ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 20 (ఎఎస్ ఎస్)

సదాశివపేట పురపాలక సంఘం యొక్క ప్రత్యేక సమావేశం చైర్మన్ ఎన్నిక ఏప్రిల్ 22వ తేదీ పగలు 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయంలో జరుగుతుంది ఈసమావేశానికి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు అధ్యక్షత వహించి ఎన్నికలు నిర్వహిస్తారు.

బొంబాయికమ్యూనిస్టుకమిటీ నుండి 12 మంది సస్పెన్షన్

సమావేశం నుండి వామపక్షవర్గ సభ్యుల వాకౌట్

బొంబాయి, ఏప్రిల్ 20

ఏడాది, ఐదునెలల తరువాత జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ బొంబాయి శాఖ సమావేశం నుండి 12 మంది సభ్యులు నేడు వాకౌట్ చేశారు.

ట్రేడ్‌యూనియనిస్టు శ్రీ ఎస్. వై. కోల్హాట్‌కర్ యీ 12మంది సభ్యులకు నాయకత్వం వహించారు. వాకౌట్ జరిపిన అనంతరం యీ సభ్యులు. ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగించారు. "కేంద్ర కమ్యూనిస్టు పార్టీలోని వామపక్షాన్ని తాము బలపరుస్తున్నట్టు వారు చెప్పారు" కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్‌లోని వామపక్ష సభ్యులు 32 మంది జారీ చేసిన విజ్ఞప్తితో పార్టీ సభ్యులందరినీ కలుసుకోవటానికి మాకుగల హక్కులన్నిటినీ వినియోగిస్తాం. నిజమైన మార్క్సిస్ట్-లెనినిస్ట్ పార్టీని ఏర్పాటుచేసే కృషిలో పాల్గొనవలసిందిగా వారందరినీ అభ్యర్థిస్తాం" అని వారన్నారు

పార్టీలోని వామపక్షానికి, అధికార పరానికి మధ్యగల అభిప్రాయభేదాలు యిరువర్గాలు కలసి ఏర్పాటుచేసే పార్టీ మహాసభల ద్వారా మాత్రమే పరిష్కారం కాగలవని వారు స్పష్టం చేశారు. పార్టీలోని వామపక్ష సభ

కూటమి పల్లివద్ద కొత్త వాడ నిర్మాణానికి హౌసింగ్ బోర్డు పథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 20

హైదరాబాద్ నగరంలోని జనాభా శరవేగంతో పెరిగిందనే నిమిత్తం ఇక్కడికి ఆరు మైళ్ళదూరంలో నగర సమీపంలో ఉన్న కూకటి పల్లిని సకల సౌకర్యాలు కలవాడగా అభివృద్ధి చేయ లని రాష్ట్ర హౌసింగ్ బోర్డు పథకాన్ని తలపెట్టింది.

కూకటి పల్లివద్ద భూములను సేకరించి అభివృద్ధి చేసే నిమిత్తం 36లక్షల 50వేల రూపాయలు ఖర్చుచేయాలని హౌసింగ్ బోర్డు తగు కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ పథకాన్ని చేపట్టే నిమిత్తం తగినంత మొత్తాన్ని రుణంగా పొందే నిమిత్తం జీవితభీమా కార్పొరేషన్‌ను అభ్యర్థించడం జరుగుతుంది

నగరం నట్టనడిమిన ఉన్న ముక్రం జాహీ రోడ్డువద్ద పెక్కు అంతస్థులతో కూడి భవనాల నిర్మాణ పథకాన్ని కూడా ఈయేడు చేపట్టాలని హౌసింగ్ బోర్డు సంకల్పం.

పాపులు, గ్యారేజీలు నివాస గృహాలకు వదుపాయం ఉండే ఆరు భవనాలను 30 లక్షల రూపాయల ఖర్చుతో ఈయేడు నిర్మించాలని హౌసింగు బోర్డు శాశ్వతాలక కార్యక్రమాన్ని రూపొందించింది.

పెక్కు అంతస్థులకల భవనాలను ముకర్రంజాహీరోడ్డుకు ఇరువైపులా నిర్మించవలసిందని మున్సిపల్ పాలనా శాఖమంత్రి కొంత కాలంక్రితంహౌసింగ్ బోర్డుకు సూచించారు. ఈ భవనాల క్రింది అంతస్థులలో పాపులు. గారేజీలకు పై అంతస్థులలో ఆఫీసులు నివాస గృహాలకు సౌకర్యం ఉంటుంది ఈ పథకంపై ప్రాథమిక సర్వే ముగిసింది.

ఈ రెండు పథకాల నిమిత్తం భీమా కార్పొరేషన్ నుండి 66లక్షల 40వేల రూపాయలు రుణంగా పొందాలన్న ప్రతిపాదన పట్ల ప్రభుత్వం సముఖతను వ్యక్తపరిచినట్లు తెలుస్తున్నది.

భీమా కార్పొరేషన్ నుండి రుణాన్ని పొందే, ఈ పథకాల వివరాలను బోర్డు తీర్మానాన్ని దరఖాస్తుతో సహా పంపవలసిందిగా రాష్ట్రప్రభుత్వం సూచించింది దానిపై కార్పొరేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతుంది.

పురానా ఈద్గాను అభివృద్ధి పరచడం వర్తమాన సంవత్సరంలో బోర్డుతలపెట్టిన మరొక ముఖ్యమైన పథకం స్వల్ప వ్యయంతో గృహాల నిర్మాణ పథకం క్రింద పురానా ఈద్గా వద్ద 750 ఇళ్ళను నిర్మించాలనిసింగ్ బోర్డు నిర్ణయించింది. ఈ పథకాని 34 లక్షల 87 వేల రూపాయలు ఖర్చుఅవుతుంది స్వల్పాదాయ వర్గా నివాస గృహాల కార్యక్రమం క్రింద 840 వేల ఖర్చుతో మధేపూరావద్ద 112ఇళ్ళను, బహదూర్ పురావద్ద40ఇళ్ళను, అమీర్ పేట వద్ద 10ఇళ్ళను నిర్మించాలని బోర్డు నిర్ణయించింది ఈ పథకం ఖర్చులో 30శాతం కేంద్రం నుండి రుణంగాను మిగిలిన 20శాతం రాష్ట్రప్రభుత్వ రుణంగాను లభిస్తాయి

రాష్ట్రప్రభుత్వం ద్వారా జీవిత భీమా కార్పొరేషన్ నుండి రుణం రూపంలో లభించే సహాయంతో హైదరాబాద్ వద్ద 544 వేల ఖర్చుతో 117 స్వల్పాదాయ గృహాలను, దూలేరాయ జాగీర్ వద్ద 428 వేల ఖర్చుతో 92ఇళ్ళను నిర్మించాలని కూడా బోర్డు సంకల్పించింది

సింగపూర్‌లో బాంబు ప్రేలుడు సంఘటనలు: నలుగురి మరణం

సింగపూర్ ఏప్రిల్ 20 (పి.టి.ఐ)

గత కొద్దిరోజులుగా ఇక్కడ ప్రభుత్వ భవనాలవద్ద, వంతెనల వద్ద బాంబు ప్రేలుడు సంఘటనలు జరుగుతున్నాయి. ప్రమాదాలలో నలుగురు మరణించారు.

ముఖ్య కేంద్రాలను రక్షించడానికి గాను కాపలాదళాన్ని ఏర్పాటు చెయ్యాలని సింగపూర్ ప్రభుత్వం నిశ్చయించింది వచ్చే బుధవారంనుండి కాపలాదళానికి నియామకాలు జరుగుతాయి సేవనల్ సర్వీసుకు 21 సంవత్సరాలు పైబడిన వాళ్లందరిని చేర్చుకోవాలని లీగడ సంకల్పించారు. ఇండోనీసియన్ దేశస్థులైన ఐదుగురిని అరెస్టు శారు. "చైనా టౌన్" ప్రాంతంలో అరెస్టులు జరిగాయి. నిర్బంధితులవద్ద బాంబులు పట్టుబడ్డాయి. ఇండోనీసియన్ పొరుడొకడు పార్కువద్ద బాంబువేయడానికి వెడుతుండగా పోలీసులు పట్టుకున్నారు

ఇండోనీసియన్లు బసచేసిన చైనీస్ షాప్ హౌస్‌పై కూడా పోలీసులు దాడిచేసి మరో రెండు బాంబులను వశపరచుకున్నారు.

వడవలలో వచ్చిన ఇంకొక 25మంది ఇండోనీసియన్లను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

చైనాపై సింహళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి విమర్శ

మాస్కో, ఏప్రిల్ 20

పార్టీ కార్యక్రమంలో చైనీయుల అనవసరపు జోక్యాన్ని విమర్శిస్తూ సింహళం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పి. కొన్నేమన్ ప్రావీన వ్యాసాన్ని ప్రావ్దా మొన్న ప్రచురించింది.

సింహళ కమ్యూనిస్టు పార్టీ సప్తమ మహా సభలను గూర్చి వ్యాఖ్యానిస్తూ పార్టీలోని చైనా అనుకూల వర్గాలు సాగిస్తున్న విధ్వంసక చర్యలను సవిస్తరంగా వర్ణించారు చైనా నాయకులు కల్పిస్తున్న సిద్ధాంతాలకు సింహళ కమ్యూనిస్టు పార్టీలో చీలికలు కల్పించటానికి చేస్తున్న ప్రయత్నాలకు సన్నిహిత సంబంధమున్నదని ఆయన అన్నారు.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభను ఏర్పాటుచేయాలని క్రుశ్చేవ్ విజ్ఞప్తి చేశారు "పార్టీ వ్యవహారాలను, పార్టీ ఎవరు నాయకులు ఎవరు సభ్యులు అనే అంశాలను నిర్ణయించవలసిందిగా సింహళ కమ్యూనిస్టు పార్టీ యేకాని పెకింగు మాత్రంకాదనే విషయాన్ని చైనా విషయంలోకులకు మేం తెలియచేస్తాం" అని ఆయన అన్నారు

సామాజ్యవాదుల రెండు చైనాల సిద్ధాంతాన్ని సింహళ కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూ గుర్తించలేదు అదేవిధంగా రెండు కమ్యూనిస్టుపార్టీలు ఉన్నాయనే పెకింగు సిద్ధాంతాన్ని కూడా సింహళ కమ్యూనిస్టుపార్టీ గుర్తించదు. అని కూడా ఆయన స్పష్టంచేశారు

ఒరిస్సా కమ్యూనిస్టు పార్టీలో మితవాదులదే పైచేయిగాఉన్న సూచన

భువనేశ్వర్ ఏప్రిల్ 20 (పి టి ఐ)

"పార్టీ విచ్ఛిత్తికిపూను కొన్న అతివాదులపై" నేషనల్ కౌన్సిల్ చైకొన్న నిర్ణయాలను కమ్యూనిస్టు పార్టీ ఒరిస్సాశాఖ సభ్యులలో అధిక సంఖ్యాకులు సమర్థిస్తున్నట్టు కార్యవర్గ సభ్యుడు మిత వాద వర్గానికి చెందిన వాడు అయిన శ్రీ రామకృష్ణపతి నేడిక్కడ ప్రకటించారు.

ఉత్కళ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సమావేశం మే నెల మొదటి వారంలో జరుగుతుందనీ పార్టీ నాయకత్వంలో ఏర్పడిన విభేదాలను గూర్చి చర్చిస్తుందని ఆయన అన్నారు.

మద్రాసువద్ద చమురు శుద్ధి కర్మాగారం

నాలుగురోజులలో స్థలనిర్ణయం జరగగలదని ఆయిల్ కమిషన్ అధ్యక్షుని ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 20 (పి.టి ఐ)

ఉత్తర మద్రాస్ ప్రాంతంలో నూనె శుద్ధి కర్మాగారాన్ని నిర్మించడానికి మూడునాలుగురోజులలో స్థలనిర్ణయం జరుగుతుందని నూనె, సహజవాయువుల కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎ కె నాయక్ నేడు ఇక్కడ ప్రకటించారు.

స్థల నిర్ణయానికిగాను శ్రీ నాయక్ అధ్యక్షుడుగా మరో రిమంది సభ్యులుగా కేంద్ర ప్రభుత్వం జిల్లాకమిటీని నియమించింది

స్థల నిర్ణయానికిగాను శ్రీ నాయక్ ఇతర సభ్యులు ఇక్కడికి వచ్చారు

రాష్ట్రప్రభుత్వం సేకరించిన సాంకేతిక సమాచారం ప్రాతపదికగా స్థల నిర్ణయం జరుగుతుందని శ్రీ నాయక్ చెప్పారు నేల పరిస్థితి, నీటి సౌకర్యం, రేవుకు సమీపంగా ఉండటం, రైలు సౌకర్యం మొదలైన విషయాలన్నీ పరిశీలించవలసి ఉంటుందనికూడా శ్రీ నాయక్ విమానాశ్రయంవద్ద విలేకరుల గోష్ఠిలో చెప్పారు మరో అరు నెలలో ప్రాజెక్టునకు పారంభ మవుతుందని 196 వ సంవత్సరం నాటికి కర్మాగారం సిద్ధమౌతుందని ఆయన చెప్పారు

శుద్ధి కర్మాగారానికి 20కోట్లరూపాయల వ్యయం కాగలదని అచనా శుద్ధి కర్మాగారంతో పాటు నిర్మించనున్న ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పాదనశక్తి లక్ష టన్నులు దీనికి కూడా 25నుంచి30కోట్ల రూపాయల వరకు ఖర్చుకాగలదని అంచనా..

కాకినాడ వైద్య విద్యా సంఘం

కాకినాడ, ఏప్రిల్ 20

కాకినాడ మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటి (వైద్య విద్యా సంఘం) వార్షిక సమావేశం ఇటీవల రంగరాయ మెడికల్ కాలేజీలో జరిగింది శ్రీ ఎం. హరిశ్చంద్ర ప్రసాద్ అధ్యక్షుడుగా, డాక్టర్ బి. వెంకట్రాజు ఉపాధ్యక్షుడుగా. డాక్టర్ ఎం. వి. కృష్ణారావు రిజిస్ట్రార్‌గా డాక్టర్ పి.వి.ఎన్. రాజు కోశాధికారిగా నూతన కార్యవర్గం ఎన్నికైనారు డాక్టర్ ఎ. పేరిశాస్త్రి, డాక్టర్ జి సోమరాజు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. రంగరాయ మెడికల్ కళాశాల నిర్వాహక మండలికి ఎసోసియేషన్ ప్రతినిధులుగా డాక్టర్ ఐ జోగారావు. శ్రీ కె వెంకన్న డాక్టర్ బి. వి. ఎల్. ఎన్. రాజు ఎన్నికైనారు.

గూడూరు సంస్కృతీ సమేళనం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

గూడూరు, ఏప్రిల్ 20

గూడూరు సంస్కృతీ సమ్మేళనం సర్వసభ్య సమావేశం యీ నెల 7వ తేదీన మున్సిపల్ హైకిల స్కూలులో జరిగింది

జూన్ మొదటి వారంలో తెలుగు నాటకాలలోను, నాటికలలోను ఏకపాత్రాభినయంలోను పోటీలు నిర్వహించడానికి నిర్ణయించారు. ఈ క్రింది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు:

శ్రీయుతులు డి ఎస్. రెడ్డి, అధ్యక్షులు. డి వి శేషయ్య కార్యదర్శి; బి. వి. కృష్ణయ్య. పి. వి. కృష్ణయ్య చి. రంగాచారి, సంయుక్త కార్యదర్శులు; కె. వి రమణారెడ్డి, కోశాధికారి. అల్లా రెడ్డి శ్యామసుందర రెడ్డి ఆహ్వాన సంఘాధ్యక్షులు: యస్ రామచంద్రరావు, సారథ్యసంఘాధ్యక్షులు.

సగరంలో 23న రేడియో శ్రోతల సంఘం వార్షికోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 20 ఎ.ఎన్.ఎస్.

ఆంధ్ర ప్రదేశ్ రేడియో శ్రోతల సంఘం వార్షికోత్సవం శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయం (సుల్తాన్ బజారు) హాలులో ఏప్రిల్ 28 వ తేదీ సాయంత్రం 7 గంటలకు జరుగుతుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వార్షికోత్సవం ప్రారంభిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమి జనరల్ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

డాక్టరు దివాకర్ల వెంకటావధాని, కౌన్సిల్ సభ్యుడు శ్రీ వి.పి. రాఘవాచారి, శ్రీ పి. వీరయ్యచౌదరి, డాక్టరుబి. రామరాజు ఈసందర్భంలో ఉపన్యశిస్తారు.

సంధ్యాలలో సంతాపసభ

సంధ్యాల, ఏప్రిల్ 20

ఈ నెల 12వ తేదీన సంజీవ నగరం నందు స్థానిక నాదస్వర విద్వాన్ శ్రీ ముత్యాలపాటి నరసింహులు అధ్యక్షతన సంగీత అభిమానులు సమావేశమై తిరునల్ వేలిజిల్లా కారుకుర్చి వాస్తవ్యులు, ప్రఖ్యాత నాదస్వర విద్వాన్ శ్రీ కె. పి. అరుణాచలం అకాల మరణానికి సంతాపాన్ని తెలిబుచ్చారు.

భీమాఉద్యోగుల ప్రదర్శన

తెనాలి, ఏప్రిల్ 18 (పి. టి ఐ)

అఖిలభారత భీమాఉద్యోగుల సంఘం ఆదేశాన్ని పురస్కరించుకొని స్థానిక సంఘం కార్మికుల వార్షికోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంలో గత బుధవారంనాడు సాయంత్రం ఇక్కడి భీమా ఉద్యోగులు కార్యాలయం ఆవరణ తెలుపల ప్రదర్శనసభ జరిపారు.

సభకు జరిగినశాఖా సంఘ సర్వసభ్య సమావేశానికి శ్రీ కె. కె. సోమయాజులు అధ్యక్షత వహించారు.

అనంతపురంలో బహిరంగసభ

అనంతపురం, ఏప్రిల్ 20

మాజీ కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్ రాం 57వ జన్మదినోత్సవ సందర్భంలో స్థానిక హరిజన హాస్టలులో ఒకబహిరంగ సభ జరిగింది. శాసన సభ్యులు శ్రీ వి రామారావు అధ్యక్షత వహించారు.

భారత దేశంలోని 8 కోట్ల మంది హరిజనులకు శ్రీ జగజీవన్ రాం ఏకైక నాయకులని శ్రీ రామారావు తన ప్రసంగంలో అన్నారు.

శ్రీ హిందీ పరసన్న, శ్రీ ఎ. జి బంసన్న, శ్రీ ఎన్. శివశంకర్ మొదలైనవారు కూడా ప్రసంగించారు.

స్వర్గీయ శ్యామారావుకు జోహార్లు

స్వర్గీయ యస్. శ్యామారావు గారికి జోహార్లు అర్పిస్తూ, శ్రీ ఆర్. కె. వాసుదేవ మొదలియార్ ఆయన జీవిత విశేషాలను వివరించారు.

ఈ మాసారంభంలో శ్రీ శ్యామారావు మృతివల్ల సికిందరాబాద్ నగరం అత్యుత్తమ సంఘ సేవకుని, మానవతావాదిని, సుప్రసిద్ధ ఆర్యసమాజకుని కోల్పోయినది.

బీదకుటుంబానికి చెందిన శ్రీ శ్యామారావు తమ తండ్రి మరణానంతరం కుటుంబ వ్యవహారాలను చేపట్టే నిమిత్తం చదువు మానివేయవలసివచ్చి పాదరక్షలు, ఖద్దరు విక్రయించే రెండు షాపులను ఆయన నెలకొల్పారు అయితే అవి ఎంతో కాలంపాటు సాగలేదు. ఆయన తల్లి అభ్యర్థనపై శ్రీ శ్యామారావును నాసంరక్షణలోకి స్వీకరించి యాదగిరిలో రెండు మూడేళ్ళ పాటు కంట్రాక్టుపనిలో శిక్షణ ఇచ్చాను. 750 రూపాయలకు తొలి కంట్రాక్టును ఆయన అక్కడే చేపట్టారు. లక్ష్యశుద్ధి, నిజాయతీలతో ఆయన చేసిన కృషి ఫలితం 5000 రూపాయలు అంతకుపైగా విలువగల భారీ కాంట్రాక్టులను ఆయన చేపట్టగలిగారు. ఆ విధంగా ఆర్జించిన లాభాలతో ఆయన నగరంలోనే కొన్ని కంట్రాక్టులను చేపట్టే వీలు కలిగించి ఆయనసమర్థతతో నిర్వహించిన వాటిలో మెథడిస్ట్, స్టాన్లీ, వెస్లీ స్కూల్ భవనాలు పేర్కొనతగినవి.

ఆకాలంలో సికిందరాబాదులో అర్యసమాజ ఉద్యమం ఉధృతంగా సాగుతున్నది. శ్రీ శ్యామారావు ఈ ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించారు అస్పృశ్యతా, మద్యపానంవంటి దురాచారాలకు వ్యతిరేకంగాను, అంతర్వర్ణ వితంతు వివాహాల ఆవశ్యకతగురించి ఆయన ప్రచారం చేసారు.

1927లో గాంధీజీ సికిందరాబాద్‌ను సందర్శించినప్పుడు నగరంలో మేము నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు. గాంధీజీ ఆశీస్సులతో శ్రీ శ్యామారావు సంఘ సేవా కార్యక్రమాలను చేపట్టారు. మార్కెట్ స్ట్రీట్‌లో బాలికల ప్రాథమిక పాఠశాలను నెలకొల్పారు. నేడది సమగ్రమైన ఉన్నత పాఠశాలగా రూపొందింది.

ఆర్యసమాజికుడుగా శ్రీ శ్యామారావు ఆదిపూడి సోమనాథరావుపంతులు, బాజి కిషన్ రావు, బి. యస్. వెంకటరావు, పి అంజయ్య, కె. శాస్త్రాచార్ వంటి ప్రముఖుల సహకారంతో మహాంకాళి

శాశ్వతప్రాతిపాదికపై అంతర్జాతీయ సైనికదళం ఏర్పాటు

12 రాజ్యాలతో సంప్రదిస్తున్నట్టు కెనడాప్రధాని పియర్సన్ ప్రకటన

అటావా, ఏప్రిల్ 20

శాశ్వతంగా అంతర్జాతీయ సైనిక దళాన్ని ఏర్పాటు చేయాలని కెనడా ప్రధాని లెస్టర్ పియర్‌సన్ యిటీవల సూచించారు. స్కాండినేవియా దేశాలతో సహా 12 దేశాలతో దీనిపై సంప్రతింపులు ప్రారంభమైనాయని నిన్నరాత్రి ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో పియర్‌సన్ వెల్లడించారు.

కొంతమంది సభ్యులు నిరాకరించి నందువల్ల, ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు సరఫరా చేసిన సైనికులతో ఒక సైనిక దళాన్ని ఏర్పాటు చేయటం సాధ్యంకాదని ఆయన అన్నారు.

ఐక్యరాజ్యసమితి అంగీకారంతో, సమితికి అందుబాటులో ఉండేవిధంగాను, అయితే సమితి ఆధీనంలో ఉండని విధంగాను, ఒక అంతర్జాతీయ సైనికదళాన్ని ఏర్పాటు చేయడానికి సాధ్యమైనంత వరకు ఎక్కువ దేశాల సభ్యులుగా చేరవలసిందిగా కోరానని పియర్‌సన్ చెప్పారు.

ప్రస్తుతం బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో ఉన్నవిధంగా. ఇంచుమించు అదేవర్గతులపై, వ్యక్తులను, వనరులను ఒక చోటకు చేర్చి ఒక సంస్థగా ఏర్పాటు చేయటమే యీ శాశ్వత సైనికదళం ప్రతిపాదన ఉద్దేశమని ఆయనఅన్నారు.

రావలెను

పాటల హోటల్లో పాల్గొనవలసిన అభ్యర్థులు కావలెను. రిజిస్ట్రేషన్ ఫీజు రు. 6-00.

స్క్రీన్ టెస్ట్

గాంధీ మెడికల్ కాలేజీకి ఎదురుగా బషీర్ బాగ్, హైదరాబాద్.

24వ వారం

జూలగాదివరిలా ఆడుకున్న గౌరమ్మ

కాలూమూసి మాగామనసులు

రోజూ 8 ఆటలు: 2-30, 6-15, 9-30

నికోసియాకు ఐరిష్ సైనికులరాక

నికోసియా, ఏప్రిల్ 20 (రాయిటర్)

68 ఐరిష్ సైనికులతో ఒకవిమానం నిన్నఇక్కడి చేరింది. ఐరిష్ సైనికులకు స్వాగతమిచ్చారు. దానిపై యు.ఎన్. కమాండర్ జనరల్ ప్రేంజ్జాని, ఆయన బ్రిటిష్‌డిప్యూటీ జనరల్ మైఖేల్ ర్వేర్ విమానాశ్రయంలో వున్నారు.

లంబాడీల గుడిసెలు దగ్ధం

అమనగల్లు, ఏప్రిల్ 20

నుచ్చుగుట్టతాండ గ్రామంలో అగ్నిప్రమాదం ఫలితంగా లంబాడీలకు చెందిన ఐదు గుడిసెలు దగ్ధమైనవి.

దేవాలయంవద్ద జంతుబలిని మానిపించి సాత్వికపూజా సంప్రదాయాన్ని ప్రారంభింప చేసారు.

ఖాదీ ఉద్యమ ఆర్థికఫలితాలపట్ల ఆయన విశ్వాసం అచంచలం ఈవిధంగా నాలుగు దశాబ్దాలకాలం సంఘసేవలో మహోజ్వలకృషి సలిపిన శ్రీ శ్యామారావు ఈనెల 15వ తేదీనాడు దివంగతులైనారు. ఆయన లేనిలోటు ఎన్నటికీ తీరదు.

ఐక్రమ్రుత్రాడుక్ష్ణ్ణ

అమరజీవి జిక్కన్న

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత: దర్శకుడు: డి.యోగీశ్వరంగా

అశోక్: హైదరాబాద్

డ్యూరబైజ్: సికిందరాబాద్

నవయుగ

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తున్నది!

మహా ధర్మవతులైన సత్యపాల మహారాజు నవగ్రహాలను తృప్తిపరచనందున పడిన కష్టాలకు ఎల్లరూ సానుభూతినిట్టూరుస్తున్నారు. భక్తి పారవశ్యంతో ఎల్ల క్షేత్రాలూత్రొక్కి అతడు మిమ్ములను కూడా పరవశులు చేస్తున్న ఈ చిత్రం పవిత్ర కళాఖండమని ప్రశంసిస్తున్నారు....

—:విశిష్ట ప్రొడక్షన్స్‌వారి:—

నవగ్రహ పూజామహిమ (తెలుగు)

నిర్మాత – దర్శకుడు: కెమెరా సంగీతం:-

బి. విశలాచార్య రవికాంత రాజన్, నాగేంద్ర

నటీనటులు:- కాంతారావు, వాసంతి, గీతాంజలి, రాజవాల, నాగయ్య, ముక్కామల.

కమల్ - మనోహర్ - మార్కండేయ

హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఏప్రిల్ 23 నుండి ప్రభాత్ – నిజామాబాద్

—పూర్ణాపిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి!

రాజకీయ చతురతపై భక్తిభావపు ప్రభావాన్ని విస్పష్టం చేయగల చిత్రం.... సత్యం, నిజాయతీ పరత్వం చిట్టచివరకు గెలుపొందిన మహాభారత వీరసమర యుగంలోకి మీ హృదయాలను ఆవిష్టం చేయగల పౌరాణిక ఖండం....

పద్మిని పిక్చర్స్ వారి కర్ణ (ఈస్ట్‌మన్ కలర్)

నటీనటులు:-ఎన్ టి రామారావు శివాజీగణేశన్ సావిత్రి. దేవిక యం వి రాజ్యం, జయంతి జి. శంకర్ తాయి మరియు సంధ్య.

సంగీతం

విశ్వనాథం-రామమూర్తి గోవర్ధన్

నిర్మాత దర్శకుడు డి. ఆర్ పంతులు

దీపక్ - అజంతా

హైదరాబాద్ సికిందరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు; 2-30, 6-15, 9-30

ఆటల సమయాలలో మాత్రమే అడ్వాన్సు బుకింగు గలదు

లక్ష్మి - వరంగల్

ఆకాశవాణి

బుధవారం 22-4-1964

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి: దమ్మపదం 7-00 తెలుగులో వార్తలు 7-15 వి. లక్ష్మి 7-45 కె. డి. కటికర్: ఖయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలితసంగీతం: బృందగానం 8-30 ఐ. చెల్లాయి: వీణ 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి కిలే) 1-00మహిళా సమాజం; స్త్రీల కార్యక్రమం1-30రాల్ గిర్జితిల్లా1-40హిందీలో వార్తలు1-50 తెలుగులో వార్తలు2-00హైదరాబాద్ బివలె2-10ఉర్దూలో వార్తలు2-20హైదరాబాద్ బి వలె2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 కన్నడ శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 అన్నమాచార్య కీర్తనలు సాహిత్యక్ సౌందర్య ఉదాహరణాత్మక ప్రసంగం (హిందీ) 7-30హైదరాబాద్ బి వలె 8-00 నాటిక (మద్రాస్ నుండి కిలే) 8-30 కె. డి. కటికర్: ఖయాల్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 10-00 నాటిక (ఉర్దూ) 10-15 కె. డి. కటికర్: ఖయాల్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాద్ మాతమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వార్యగోష్ఠి 8-00 హైదరాబాద్ ఎ వలె 8-30 బి. పి. వెంకటేశన్ 8-50 హైదరాబాద్ ఎ వలె 9-25 విరామసంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 10-00 వి. లక్ష్మి 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30వరకు

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి (హైదరాబాద్ నుండి కిలే)7-00 తెలుగులో వార్తలు 7-15 చతురంగం 7-30 వి. అనసూయాదేవి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలితసంగీతం(హైదరాబాద్ నుండి కిలే) 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళాసమాజం(హైదరాబాద్ నుండికిలే) 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నేటి విశేషం6-20గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రామచరిత మానస్‌నే కావ్యపథ్: కైకెయీ భరత్ సంవాద్ ప్రసంగం (హిందీ) 7-45 లలిత సంగీతం 8-00 నాటిక మద్రాస్ నుండి కిలే) 8-30 వాద్య బృందం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 మణిమాల 9-30 ఢిల్లీ నుండి కిలే 10-00 వి. అనసూయాదేవి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

89.42 మీ (3355 కిలోసై) (హైదరాబాద్ మాతమే)

ఉ॥ 7-30 హైదరాబాద్ ఎ వలె ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

సా॥ 7-00 హైదరాబాద్ ఎ వలె 9-0. వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

జార్జ్‌టౌన్ సమీపంలో నీగ్రోలు, ఇండియన్ల మధ్య సంఘర్షణలు

జార్జ్‌టౌన్, ఏప్రిల్ 20

జమైకారాజధాని ప్రాంతంలో నిన్న రెండుజాతివైరమ్యాలు రెచ్చిపోయాయి. 27 మంది నీగ్రోలు, ఇండియన్లు గాయపడ్డారు. ఐదుగురు నీగ్రోలపై తుపాకులు సెల్వారని సైనిక వర్గాల ద్వారా తెలియవచ్చింది.

నీగ్రోలు ఒక ఇండియన్‌ను కాల్చి చంపారని, హతుడి మృతకళేబరం పైట పడిన తర్వాత ఉభయవర్గాల మధ్య కాల్పుల సంఘటనలు జరిగాయి. జార్జ్‌టౌన్ నుండిసమర్థులైన వందమంది సైనికులను పిలిపించి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

పులిని చంపి కాపరిని రక్షించుకొన్న ఆవులమంద

సూరత్, ఏప్రిల్ 20

పశువుల కాపరిపై దాడి జరిపిన పెద్దపులిని చంపి కొన్ని ఆవులు అతనిని మృత్యుముఖంనుండి రక్షించాయి

పశువుల కాపరి మేతకోసం ఆవులమందను వనార్ గ్రామ సమీపంలోని అరణ్య ప్రాంతాలకు తోలుకు వెళ్ళాడు. ఆ సమీపంలోని పొదలలో దాగిఉన్న పెద్దపులి ఒకటి పశువుల మందపై విరుచుకపడింది పశువుల కాపరి కొంతసేపు తనవద్ద ఉన్న కర్రతో పెద్దపులిని ఎదిరించాడు చివరకు పెద్దపులిదే పైచేయి కావచ్చింది. ఆ సమయంలో ఆవులన్నీ కలసి ఒక్కుమ్మడిగా పెద్దపులిని ఎదిరించాయి వాడి కొమ్ములతో పెద్దపులిని చంపి పశువుల కాపరిని మృత్యుముఖంనుండి రక్షించాయి

డాంగ్స్ జిల్లా (గుజరాత్)లోని వనార్ గ్రామ సమీపంలో, గత వారాంతంలో యీ సంఘటన జరిగినట్టు యిక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తోంది.

తీవ్రగాయాలతో బాధపడుతున్న పశువుల కాపరిని ఆసుపత్రిలో చేర్పించారు అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors at the Deccan Chronicle Press, 36. Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K R Nandagopal L.M.E. Editor: Gora Sastry.